సూర్య 18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం | 8 మార్చి 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 136
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం శుద్ధ. నవమి మ.12.01, ఆరుద్ర రా.2.44, వర్జ్యం ఉ.11.37 నుంచి 1.10 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.22 నుంచి 7.56 వరకు

# ఆధునిక నగరంగా సిల్వాస్సా

సిల్వాస్సా ఆధునిక నగరంగా అభివృద్ధి చెందుతోందని, ఈ నగరం కాస్మోపాలిటన్ స్వభావం దాద్రా మరియు నగర్ హవేలీలో కొత్త అవకాశాల వేగవంతమైన అభివృద్ధిని హైలైట్ చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.


6లో

- హవేలీలో కొత్త అవకాశాలతో వేగవంతమైన అభివృద్ధి
- దాద్రా మరియు నగర్ హవేలీ ; దయ్యూ - డామన్ మనకు వారసత్వ ప్రాంతాలు
- ఇప్పటికే సిల్వాస్సాలో 2580 కోట్లు పెట్టబడులు
- గిరిజన వర్గాలకు ఎంతో ప్రయోజన కరంగా నమో ఆసుపత్రి
- పిల్లలు స్మార్ట్ తరగతుల్లో విద్యనభ్యసించడం నాకు గర్వకారణం
- సిల్వాస్సాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆరంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

## ఫ్లాట్‌గా స్టాక్ మార్కెట్‌లు


5లో

- 7 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 7 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ
- 3 శాతానికి పైగా పెరిగిన రిలయన్స్ షేరు విలువ

## బొగ్గు రంగంలో పరిశోధనలు

ఐఐటీ హైదరాబాద్‌తో ఒప్పందం కుదుర్చుకున్న బొగ్గు, గనుల శాఖ

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో రూ.98 కోట్లతో సెంటర్ ఆఫ్ క్లీన్ కోల్ ఎనర్జీ అండ్ నెట్ జీరో పేరుతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కోలిండియా, ఐఐటి మధ్య ఒప్పందం కుదుర్చుకున్నారు.


7లో

# మహిళతోనే ప్రగతి సాధ్యం

- విభిన్నంగా ఆలోచించండి, నిరంతరం నేర్చుకోండి, మీ ఆశయాన్ని కొనసాగించండి
- ఏపీని మహిళా పారిశ్రామికవేత్తల హబ్‌గా మారుస్తాం
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్స్ ద్వారా మహిళా ఆవిష్కర్తలకు సహాయం
- మహిళా అంతర్జాతీయ కాన్ఫరెన్స్ 2025లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ కాన్ఫరెన్స్ 2025లో న్యూ జెన్ - టెకేడ్ ఫర్ సస్టైయినబుల్ ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్ఎంఇ) - అందరికీ శ్రేయస్సు అనే అంశంపై కీలకోపన్యాసం చేశారు. తన ప్రసంగం ద్వారా, అతను మహిళల నేతృత్వంలోని సంస్థలకు మద్దతు ఇవ్వడానికి, నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి మరియు సాంకేతికత మరియు ఆవిష్కరణల ద్వారా ఆర్థిక వృద్ధిని నడపడానికి సమగ్ర దృష్టిని వివరించాడు.



2లో

## టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విచారణ

విశాఖలో టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విజిలెన్స్, సీఐడీ విచారణ జరుగుతోందని, నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు. ఏపీ శాసనసభలో ఇవాళ జరిగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో టీడీఆర్ బాండ్లపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ, గత ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్లలో భారీగా అవకతవకలు జరిగాయని, ఒక్క విశాఖలోనే కాదు తణుకు, తిరుపతిలో కూడా అక్రమాలు చేశారని చెప్పారు.



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### టాటా రెన్యువబుల్ ఎనర్జీతో ఏపీ
## కీలక ఒప్పందం

- ఈ ఒప్పందం ద్వారా పునరుత్పాదక ఇంధన రంగంలో రూ.49వేల కోట్ల పెట్టుబడులు
- రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో వచ్చే అయిదేళ్లలో 10 లక్షల కోట్ల పెట్టుబడుల లక్ష్యం
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ ఒప్పందం


7లో

## ఇదేం పాలన సీఎం గారు!

- వేతనాలను తగ్గించడమేంది?
- ఉద్యోగులకు డీఏలివ్వరు... ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచరా?
- కేంద్ర మంత్రి బండి సంజయ్


3లో

## మహిళలకు ప్రభుత్వం పెద్దపీట



- తెలంగాణ ప్రతి మహిళా వీరనారే
- అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వివరాలు-3లో


### పారిశ్రామికవేత్తలకు
## ప్రోత్సాహం

- గత ప్రభుత్వం పారిశ్రామిక విధానాన్ని అవలంబించలేదు
- ఎం.ఎస్. ఎం.ఈల అభివృద్ధిపై దృష్టి సారించాం
- అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తాం
- ఐటి శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు



7లో

## అంతే ఇంతే!




అందుకే కదా దేశ ఆర్థిక మంత్రి మహిళ నడుపుతోంది

### తెలంగాణలో ఐపీఎస్‌లు బదిలీలు




- 21 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ
- బదిలీ అయినవారిలో అడిషనల్ డీజీ, ఐజీపీ, డీఐజీలు
- 14 మంది ఎస్పీలకు స్థానచలనం
- ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు స్థానచలనం

వివరాలు-7లో

## నాగబాబు నామినేషన్ దాఖలు



- ఎంఎల్‌ఏ కోటాలో ఎంఎల్సీ స్థానానికి కూటమి తొలి అభ్యర్థి
- లోకేష్ తోపాటు పలువురు హాజరు

వివరాలు-2లో

### బీసీ ఉద్యమానికి
# బీసీ మహిళలు సైతం

- మన ఆలోచన ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం
- ఆకాశంలో సగం అందులో మనం అంటున్న మహిళలు
- రాష్ట్రంలో జరుగుతున్న బీసీ ఉద్యమంలో కీలక భూమిక మన ఆలోచన
- మన ఆలోచనతో కలిసి వస్తాం ఉద్యమంలో పాల్గొంటాం
- ఉద్యమం మరింత బలోపేతం చేసేందుకు సై అంటున్న మహిళలు

తెలంగాణ రాష్ట్రంలో గతంలో మరెన్నడూలేని విధంగా బీసీ ఉద్యమం మరింత బలోపేతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు వస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో మహిళలు బిసి ఉద్యమానికి మేము సైతం అంటున్నారు.


3లో

### జిల్లాల పునఃవ్యవస్థీకరణపై
## ఎలాంటి ప్రతిపాదన లేదు

- పరిశీలనలో అద్దంకి, మడకశిర రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు
- కొత్త జిల్లాల ఏర్పాటును గందరగోళంగా మార్చిన వైసీపీ ప్రభుత్వం
- శాసనమండలిలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్


వివరాలు-2లో



# ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆసుపత్రుల నిర్మాణం చేసే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ కచ్చితంగా ఆస్పత్రి ఏర్పాటు గురించి తొందర్లోనే కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలకు మంచి శుభవార్త వింటారని హామీ ఇచ్చారు..నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ప్రజలను ప్రజల ఇబ్బందులను పట్టించుకోని బిఆర్ఎస్ ప్రభుత్వం అందుకే ప్రజలు తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడ గొట్టి కాంగ్రెస్ పార్టీని గెలిపించి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేశారు. ఇదే విధంగా రాబోయే రోజుల్లో లోకల్ బాడీ ఎలక్షన్లో కూడా కచ్చితంగా అన్ని సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని గంటాపదంగా తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ముఖ్య నాయకులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, మేకల మైకెల్, కోఆర్డినేటర్ తూము సంతోష్ కుమార్, దేవ సహాయం రవి, డివిజన్ అధ్యక్షుడు సతీష్ గౌడ్, ఎస్సీ సెల్ బండిగ నరసింహ, కొమ్ము బాబురావు, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిపిటిఎంఎం జాతీయ మహాసభలకు
# కేంద్రమంత్రి గడ్కరికి ఆహ్వానం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఏప్రిల్ 12,13 తేదీలలో లో హైదారాబాద్‌లో జరుగు బిపిటియంయం 7 వ త్రైవార్షిక జాతీయ మహాసభలకు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీవ్ నీ కలిసి విజ్ఞప్తి చేశారు. అనగా మార్చి 7 వ తేది బిపిటియంయం జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి, బియంయస్ సీనియర్ నాయకులు కల్లోల్ భట్టా చార్య ఆధ్వర్యంలో బిపిటియంయం ప్రతినిధులు యోగేష్ శర్మ, రాజేష్ వర్మ, యండి హాబీబ్, శ్రీధర్ రెడ్డి, కంది శ్రీనివాస్, కొంకటి శ్రీనివాస్, శివకుమార్ తదితరులు నితిన్ గడ్కరీని నాగపూర్ లోని వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఏప్రిల్ నెలలో 12,13 వ తేదీలలో హైదారాబాద్ లో జరుగు భారతీయ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ అఖిల భారత మహా సభలకు గడ్కరీని ఆహ్వానించారు. దానికి మంత్రి ఏప్రిల్ 12 మొదటి రోజు ప్రారంభం ఉద్ఘాటన లో పాల్గొంటానని తెలియ చేసారు.అనంతరం రవిశంకర్ వారికి దేశవ్యాప్తంగా రవాణా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు.

దేశ వ్యాప్తంగా ప్రైవేట్ రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, రవాణా వాహనాలకు వన్ నేషన్ వన్ ట్యాక్స్, ఎలక్రికల్ వాహనాల పై సబ్సిడీ,రవాణా వాహనాల ఇన్స్యూరెన్స్ తగ్గింపు. తదితర విషయాలపై చర్చించడం జరిగింది. మహాసభలకు ఆహ్వానిస్తూ గడ్కరీ కి ఆహ్వాన పత్రం సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

- 2.5 శాతం డిఏ ప్రకటించిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- డిఏ ప్రకటనతో ప్రతి నెల ఆర్టీసీ పై 3.6 కోట్లు అదనపు భారం
- మంత్రి పొన్నం ప్రభాకర్ మది నుండి వచ్చిన ఆలోచన రేపు మహిళా దినోత్సవం నుండి అమలులోకి
- మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు
- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం
- మండల మహిళా సంఘాల ద్వారా మొదటి దశలో 150 బస్సులు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీలోకి
- శనివారం లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఆర్టీసీ యాజమాన్యం తో చర్చించి ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డిఏ ప్రకటిస్తున్నట్లు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2.5 శాతం డిఏ వల్ల ఆర్టీసీ పై ప్రతి నెల 3.6 కోట్ల భారం పడనుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తరువాత ఇప్పటి వరకు 150 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. దాదావు 5 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మహా లక్ష్మి పథకం ప్రారంభం తరువాత మహిళా ప్రయాణికుల సంఖ్య దాదావు ప్రతి రోజూ 14 లక్షల మహిళలు అదనంగా ప్రయాణం చేస్తున్నారు. దీనివల్ల ఉద్యోగుల పై పని ఒత్తిడి పెరిగిన వారు నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మదిలో నుండి వచ్చిన ఆలోచన మహిళా దినోత్సవం సందర్భంగా రేవు అమలులోకి రానుంది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తుంది. మహిళా ప్రయాణికుల అదనంగా పెరగడంతో ఆర్టీసీ బస్సుల డిమాండ్ పెరిగింది. మహిళా సమైఖ్య సంఘాల చేతే బస్సులు కొనిపించి ఆర్టీసీలో అద్దె ప్రాతిపదికన బస్సులు పెట్టించి మహిళలు ఆదాయాన్ని అర్జించాలని భావించిన మంత్రి పొన్నం ప్రభాకర్ పంచాయతీ రాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తో పాటు అధికారులతో పలుమార్లు చర్చించారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటిసారి మహిళా సంఘాల చేత ఆర్టీసీ బస్సులు అద్దె ప్రాతిపదికన పెట్టి బస్సులకు యజమానులను చేస్తూ మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించింది. రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వివిధ పథకాలు ఇప్పటికే అమలులోకి తీసుకువచ్చింది. రేవు మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా మొత్తం 600 బస్సులు మహిళా సమైఖ్య సంఘాల ద్వారా ఆర్టీసీ తో అద్దె ప్రాతిపదికన ఒప్పందం జరగగా రేవు మొదటి దశలో 150 బస్సులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఇందిరా మహిళా శక్తి బస్సులు మొదటి దశలో 150 మండలాల్లో ప్రతి మండలానికి ఒక మండల మహిళా సమైఖ్య సంఘం ద్వారా ఒక బస్సు రేవు ప్రారంభం కానుంది. ఈ పైలెట్ ప్రాజెక్టు పాత ఉమ్మడి జిల్లాలైన వరంగల్ ,ఖమ్మం ,కరీంనగర్ , మహబూబ్ నగర్ జిల్లాలను పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి మహిళా సంఘాలను భాగస్వామ్యం చేశారు. మండల మహిళా సమైఖ్య ల ద్వారా కొనుగోలు చేసిన ఇందిరా మహిళా ఆర్టీసీ బస్సుల ద్వారా బస్సుల డిమాండ్ ప్రయాణికులకు ఉపశమనం కలగనుంది. మహిళా ప్రయాణికులకు ఇబ్బందులు తొలగనున్నాయి.

## ప్రజా భవన్‌లో రేపు అన్ని పార్టీల
# ఎంపీల సమావేశం

**కేంద్రంలో పెండింగ్ సమస్యల సాధన ఎజెండా**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం వద్ద రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. భట్టి విక్రమార్క మల్లు, ఉప ముఖ్యమంత్రి (ఆర్థిక, ప్రణాళిక శాఖ) అధ్యక్షతన శనివారం ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం వద్ద అపరిష్కృతంగా ఉన్న రాష్ట్రానికి సంబంధించిన వివిధ సమస్యలపై చర్చించనున్నారు. పెండింగ్లో ఉన్న సమస్యలపై ఎంపీలు రాష్ట్రం పక్షాన పార్లమెంట్‌లో, కేంద్ర ప్రభుత్వం వద్ద మాట్లాడాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రయత్నం చేస్తుంది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ల తో పాటు రాష్ట్రానికి సంబంధించిన ఎంపీలందరిని శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్వయంగా ఫోన్ చేసి సమావేశానికి ఆహ్వానించారు.

## వచ్చేవారం నుంచి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వచ్చేవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. శుక్రవారం నాడు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిగారు మాట్లాడుతూ పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని ఈ రోజుతో 15 నెలలు అయ్యిందని గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థంగా తయారైందని అయినా కూడా తెలంగాణ ప్రజానీకానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు. అర్హులైన వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తాం,రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం లేటవుతుంది.ఆనాటి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించింది. వాటన్నింటినీ గాడిన పెడుతూ అభివృద్ధి, సంక్షేమం చేపడుతున్నాం.ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం అని అన్నారు.పేదవారి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తోంది.ఇచ్చిన ప్రతి మాటను..హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

- గత ప్రభుత్వం పారిశ్రామిక విధానాన్ని అవలంబించలేదు
- ఎం.ఎస్. ఎం.ఈ ల అభివృద్ధిపై దృష్టి సారించాం
- అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తాం
- ఐటి శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్ టీసీసీఐ) ఆధ్వర్యంలో బంజారాహిల్స్ లోని తాజ్ డెక్కన్ లో ఎంఎస్ఎంఈ స్పార్క్ 2. పేరిట ఏర్పాటు చేసిన సదస్సును రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో తెలంగాణ పరిశ్రమల శాఖ డైరెక్టర్ డా. మాల్సూర్, ఎస్ బీ ఐ లోకల్ ఆఫీస్ సీజీఎం రాజేష్ కుమార్, ఎఫ్ టీసీసీఐ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అత్యధిక మందికి ఉపాధి కల్పించే ఎంఎస్ఎంఈల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నోసార్లు కోరాను. కానీ దురదృష్టవశాత్తు వాళ్లు పట్టించుకోలేదు. మేం అధికారంలోకి రాగానే తెలంగాణ పారిశ్రామికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఎంఎస్ఎంఈల అభివృద్ధిపై దృష్టి సారించాం. అన్ని రకాలుగా అండగా ఉంటాం అని అన్నారు. ఎంఎస్ఎంఈలు అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటేలా అన్ని రకాలుగా ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా పాలసీని తీసుకొచ్చాం. ఎంఎస్ఎంఈ నిర్వాహకులకు మరింత ప్రయోజనం చేకూరేలా వారిని భాగస్వామ్యం చేస్తూ ఈ పాలసీకి సంబంధించిన ఆపరేషనల్ గైడ్ లైన్స్ ను తీసుకొస్తాం అని అన్నారు. తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేసేందుకు ఎంఎస్ఎంఈ క్లస్టర్స్ ఏర్పాటు చేస్తాం. ఈ క్లస్టర్ల ఏర్పాటులో నిపుణులను భాగస్వామ్యం చేస్తాం. వారి సలహాలు, సూచనలతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో వీటిని ఏర్పాటు చేస్తాం అని అన్నారు. ఎంఎస్ఎంఈల నిర్వాహకులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరిస్తాం. ముఖ్యంగా వారి ఉత్పత్తులను అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ చేసుకునేందుకు ప్రభుత్వం తరవున సహకరిస్తాం. మన దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే ఎంఎస్ఎంఈలకు రుణాల మంజూరులో బ్యాంకులు ఉదారంగా వ్యవహరించాలని కోరుతున్నా. ఈ విషయంలో ప్రభుత్వం తరవున చొరవ తీసుకుంటాం అని స్పష్టం చేశారు. ఎంఎస్ఎంఈల నిర్వాహకులు సాంప్రదాయబద్ధంగా కాకుండా కొత్తగా ఆలోచించాలి. వస్తువుల ఉత్పత్తికే 100 శాతం పెట్టుబడి పెట్టొద్దు. మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుని ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాలి. అలా మిగిలిన పెట్టుబడిని మార్కెటింగ్, సేల్స్ కోసం వినియోగించాలి. పరిశ్రమల శాఖ తరవున ఎఫ్ టీసీసీఐ లాంటి సంఘాలను భాగస్వామ్యం చేసి ఎంఎస్ఎంఈల నిర్వాహకులకు ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీ వినియోగంపై అవగాహన కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. మాటలు చెప్పడం కాదు చేతల్లో చూపించే ప్రభుత్వం మాది. మేం ఒంటెద్దు పోకడలకు వెళ్లం. రాష్ట్రాభివృద్ధిలో అందర్ని కలువుకుని ముందుకెళ్తాం. 2014 నుంచి పారిశ్రామికవేత్తలకు రావాల్సిన సబ్సిడీలు పెండింగ్ లో ఉన్నాయి. ఓవైవు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సరిదిద్దుతూనే.. ఈ బకాయిలను విడతల వారీగా చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఈ నెల చివరి నాటికి రూ.400 కోట్ల నుంచి రూ.500 కోట్ల బకాయిలను పారిశ్రామికవేత్తలకు చెల్లిస్తాం అని స్పష్టం చేశారు. కొందరు తమ స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలిపోతున్నాయంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. మీరెన్ని రకాలుగా ప్రచారం చేసినా.. రాష్ట్రానికొచ్చే పెట్టుబడులు ఆగడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ ఏడాది దావోస్ పర్యటనలో రూ.1.78 లక్షల కోట్లు పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. ఇది మీ కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటాం. తెలంగాణ యువతలో ప్రతిభకు కొదువ లేదు. కొత్తగా ఆలోచించాలి. నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి. పది మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నా. ప్రభుత్వం తరవున అన్ని రకాలుగా ప్రోత్సహిస్తాం అని స్పష్టం చేశారు.

## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో భారీగా పలురయ్యే అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు బదిలీల ఉత్సవాలు జారీ చేసింది. రామగుండం సీపీగా అంబర్ కిషోర్ ఝా, వరంగల్ సీపీగా సన్ప్రీత్ సింగ్ (డిఐజి ప్రమోషన్ ర్యాంక్), ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధూశర్మ,కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర బదిలీ అయ్యారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్గా సాయిచైతన్య, కరీంనగర్ సీపీగా గౌస్ ఆలంకు పోస్టింగ్ ఇచ్చారు.ఆదిలాబాద్ ఎస్పీగా అఖిల్ మహాజన్,నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్ నియమితులు కాగా భువనగిరి డీసీపీగా అక్షాన్ష్ యాదవ్ను నియమించారు.సంగారెడ్డి ఎస్పీగా పంకజ్ పరితోష్,సిరిసిల్ల ఎస్పీగా గీతే మహేష్ బాబా సాహెబ్ బదిలీ అయ్యారు. వరంగల్ డీసీపీగా అంకిత్ కుమార్ నియమితులు కాగా మంచిర్యాల డీసీపీగా భాస్కర్ కు పోస్టింగ్ ఇచ్చారు. పెద్దపల్లి డీసీపీగా కరుణాకర్ నియమితులు కాగా సెంట్రల్ జోన్ డీసీపీగా శిల్పవల్లి నియమితులయ్యారు. సూర్యాపేట ఎస్పీగా నరసింహ, సీఐడీ ఐజీగా ఎం.శ్రీనివాసులు లకు పోస్టింగ్ లు ఇచ్చారు. సీఐడీ ఎస్పీగా పి.రవీందర్ఎస్ఐబి ఎస్పీగా వై.సాయి శేఖర్ నియమితులు కాగా అడిషనల్ డీజీపీగా అనిల్కుమార్ ను నియమించారు.ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీగా చేతన కు పోస్టింగ్ ఇచ్చారు.




# ఇదేం పాలన? సీఎం గారు...

**కేంద్ర మంత్రి బండి సంజయ్**

- వేతనాలను తగ్గించడమేంది?
- ఉద్యోగులకు డీఏలివ్వరు... ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచరా?
- డ్రైవర్లు, వర్క్ ఇన్ స్పెక్టర్లకు 25 శాతానికిపైగా వేతనాలు తగ్గించడం దుర్మార్గం?
- నాలుగేళ్లుగా ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు ఎందుకు పెంచడం లేదు?
- తక్షణమే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలను పెంచండి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్ శానిటేషన్ ఉద్యోగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గం కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. పట్టణాల పరిశుభ్రతలో శానిటేషన్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకం. కరోనా మహమ్మారి కాలంలో ప్రాణాలను ఫణంగా పెట్టి అందించిన సేవలు మరువలేనివి. దురదృష్టమేమిటంటే... ఆనాటి నుండి నేటి వరకు వేతనాలు పెంచాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. పైగా మున్సిపల్ డ్రైవర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లకు చెల్లిస్తున్న వేతనాలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గం. భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాం. ప్రతి ఏటా పెరిగే నిత్యావసర ధరలు, ఇతర ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగుల జీత భత్యాలను పెంచడం పరిపాటి. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు పెంచకపోగా ఉన్న వేతనాల్లో భారీగా కోత విధించడం ఎంత వరకు సమంజసం? ఇప్పటి వరకు శానిటరీ ఇన్ స్పెక్టర్లకు నెల వేతనం రూ.22 వేలు చెల్లిస్తుండగా, ఆ వేతనాన్ని రూ.16,600లకు తగ్గించడం దుర్మార్గం. అట్లాగే డ్రైవర్లకు సైతం ఇదే విధంగా కోత విధించడం ఎంత వరకు న్యాయం?

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో 30 వేల 955 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. 2021 జూన్ 11న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ 30 శాతం మేరకు వేతనాలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. నాటి నుండి నేటి వరకు అంటే గత నాలుగేళ్లుగా వేతనాల పెంవు ఊసే లేదు. పైగా దాదావు 3 వేల మంది శానిటరీ ఇన్ స్పెక్టర్లు, డ్రైవర్ల వేతనాల్లో ఏకంగా 25 శాతానికిపైగా కోత విధించడం కాంగ్రెస్ ప్రభుత్వ మతిలేని చర్యగా భావిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి అందుకు భిన్నంగా వ్యవహరించడం ఎంత వరకు సమంజసం?

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 5 డీఏలు పెండింగ్ లో ఉన్నప్పటికీ వాటిని చెల్లించడం లేదు. జీపీఎఫ్ లో దాచుకున్న సొమ్మును కూడా డ్రా చేసుకోకుండా ఇబ్బంది పెడుతున్నారు.

ఆఖరికి రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ ఇవ్వకుండా కాళ్ల చెప్పులరిగేలా ఆఫీసుల చుట్టూ తిప్పించుకుంటూ ఉద్యోగులను వేధిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పినా తీరు మారకపోవడం బాధాకరం. నేడు మున్సిపాలిటీల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్ శానిటరీ ఇన్ స్పెక్టర్లు, డ్రైవర్ల వేతనాల్లో భారీగా కోత విధించడాన్ని చూస్తుంటే ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందిపట్ల కాంగ్రెస్ కు ఉన్న వ్యతిరేక భావం అర్ధమవుతోంది. తెలంగాణ ప్రజలు విజులు. అన్నీ గమనిస్తున్నారు. తక్షణమే చేసిన పొరపాటును సరిదిద్దుకుని మున్సిపల్ డ్రైవర్లు, శానిటేషన్ వర్క్ ఇన్ స్పెక్టర్ల వేతనాలను సరిచేయడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది అందరికీ వేతనాలను పెంచాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

## మహిళలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో ప్రతి మహిళా ఒక వీరనారే. మహిళలు గడ్డపరకలు కాదని గడ్డపారలు నిరూపించిన ఉదంతాలెన్నోనని అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. తెలంగాణలోని ఆడబిడ్డలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఒకనాడు మహిళలు అంటే వంటింటి కుందేళ్ళు అని అనే వాళ్ళు కానీ, నేడు ఈ ప్రపంచవు ప్రగతికి రథ చక్రాలు. మహిళా సాధికారత కోసం తెలంగాణలో రేవంతన్న నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. అందుకు నిలువెత్తు నిదర్శనం నా ఎదుగుదలనే. ఒక మహిళ అయిన నాకు ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్యేగా మంత్రిగా అవకాశం లభించిందన్నారు. మన తెలంగాణ గడ్డ మీద మహిళామణులు చాకలి ఐలమ్మ, ఈశ్వరీభాయి, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి హేమాహేమీలు నడిచిన నేల ఇది అన్నారు. తెలంగాణలో ప్రతి మహిళా ఒక వీరనారే. మహిళలు గడ్డపరకలు కాదు... గడ్డపారలు నిరూపించిన ఉదంతాలెన్నో.మహిళ కోసం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో చేస్తున్నదన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న తలంవుతో వారిని పారిశ్రా మికవేత్తలుగా తీర్చిదిద్దే కార్య క్రమాలను అమలు పరుస్తోంద న్నారు. గతంలో మహిళా సంఘాలు అంటే స్వయం ఉపాధి. కాని ప్రజా ప్రభుత్వంలో మహిళా సంఘాలు అంటే పది మందికి ఉపాధి హామీ అని అన్నారు. మహిళను మహాలక్ష్మిగా గౌరవించడం మన అందుకే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోందన్నారు. దాంతో ఆదా అయ్యే మొత్తాన్ని ఇతర అవసరాలకు ఖర్చు చేసుకునే వెసులుబాటు మహిళలకు కలిగింది. ఇప్పటివరకు సుమారు కొట్లాది మంది మహిళలు ఈ పథకం ఉపయోగించుకున్నారు. నిరుపేద, మధ్య తరగతి గృహిణుల వంటింటి భారాన్ని తగ్గించేందుకు రూ. 500 కే వంటగ్యాస్ సిలిండర్ ను అందిస్తోంది ప్రజా ప్రభుత్వం. ఇప్పటి వరకు 50 లక్షల కుటుంబాలకు రాయితీ సిలిండర్లు అందుతున్నాయన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను పారిశ్రామిక వెత్తలుగా తీర్చి దిద్దే కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతం గా కొనసాగుతోందన్నారు. దేశ చరిత్రలో ప్రప్రథమం, మహిళా సంఘాలకు సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు... వెయ్యి మెగావాట్ల ఉత్పత్తే లక్ష్యం అని అన్నారు. రానున్న రోజుల్లో మహిళలకు మరిన్ని కార్యక్రమాలు చేపడుతాం అని స్పష్టం చేశారు.

# బీసీ ఉద్యమానికి బీసీ మహిళలు సైతం

- మన ఆలోచన ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం
- ఆకాశంలో సగం అందులో మనం అంటున్న మహిళలు
- రాష్ట్రంలో జరుగుతున్న బీసీ ఉద్యమంలో కీలక భూమిక మన ఆలోచన
- మన ఆలోచనతో కలిసి వస్తాం ఉద్యమంలో పాల్గొంటాం
- ఉద్యమం మరింత బలోపేతం చేసేందుకు సై అంటున్న బీసీ మహిళలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో గతంలో మరెన్నడూలేని విధంగా బీసీ ఉద్యమం మరింత బలోపేతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు వస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో మహిళలు బిసి ఉద్యమానికి మేము సైతం అంటున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు, మహిళా కవులు, కళాకారులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు లతోపాటు ప్రముఖుల రంగాలలో రాణిస్తున్న మహిళ నేతలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అత్యధిక శాతం జనాభా ఉన్న బీసీలకు న్యాయం జరగాల్సిన అవసరం ఉందని అందులో సగభాగం ఉన్న మహిళలోకానికి సైతం ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బిసి రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోవడం ఆ నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలని మహిళా ప్రముఖులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికడుతూనే మహిళల హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శ్శ్శ్శ

అంతర్జాతీయ మహిళా దినోత్సవం వురస్కరించుకొని మహిళలను గౌరవించాలన్న సదుద్దేశంతో శుసదుద్దేశంతో మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యం లో వివిధ రంగాలకు చెందిన ప్రముఖ మహిళలను, వారి సేవలను గుర్తించి మహిళా దినోత్సవం సందర్భంగా వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనడం జరిగింది. వేదిక మీదికి ఆహ్వానించిన వారు, జి రమ ఆహ్వానించారు.

కార్యక్రమానికి గునుగంటి లలిత సభా అధ్యక్షత వ్యవహరించారు. కొమ్ము ఉమాదేవి యాదవ్ (రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్), స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ యాదవ్, మాజీ కార్పొరేటర్ ముద్దగోని లక్ష్మి ప్రసన్న గౌడ్, దాసోజు లలిత (రచయిత), సుజాత నాయుడు, పన్యాల మమతా గౌడ్, కటకం సుప్రియ, పసికంతం హేమలత, పట్నల సావిత్రి, లక్ష్మి ప్రసాద్, నాంపల్లి సుజాత (రచయిత్రి, శ్యామల ఉపేంద్ర యాదవ్, శారద గౌడ్ (అడ్వకేట్), రేణుక (వడ్డెర సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి), రమాదేవి (సింగర్), డాక్టర్ కాకునూరు జ్యోతి, ఎం. స్వరూప,



మన ఆలోచన ప్రతినిధులు గడ్డం నరసింహ, దొంత ఆనందం, గుండ్ల ఆంజనేయులు గౌడ్, వూస నరసింహ గంగపుత్ర, సోషల్ జస్టిస్ పార్టీ అధికార ప్రతినిధి వేముల కొండల గౌడ్, దశరథ సాగర్, వేముల రమేష్ గౌడ్, పాల్గొనడం జరిగింది. మరియు మహిళా సంఘం నాయకురాలు, వివిధ పార్టీలకు అతీతంగా మహిళ నాయకురాలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

SAHARA INDIA PARIWAR

Command & Registered Office: Sahara India Bhawan, Kapoorthala Complex, Lucknow-226024

**OFFICE : GUDIWADA & AWANIGADDA**

The General Public is hereby informed that the Service Centres **Gudiwada/1827 & Awanigadda/2293** working under the administrative control of our Regional Office, **Vijayawada** are being **merged** with Service Centre, **Machilipatnam/1238** under the administrative Control of Regional Office, **Vijayawada** from dated **01-03-2024.**

So, all the Esteemed Depositors/ Investors of our **Gudiwada & Awanigadda** offices are hereby requested to contact the below mentioned address for fulfilling their office related works-

**SAHARA INDIA, SERVICE CENTRE MACHILIPATNAM**

D.No: 25-130/131, Near Mahalakshmamma Vari Temple, Jagannadha Puram, Machilipatnam, Dist. Krishna, Andhra Pradesh-521001

Date: 08-03-2025

Place: Vijayawada

**Regional Manager Worker**

Regional Office, **Vijayawada**

CCN-32

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 మొదలైనప్పటి నుండి ప్రపంచదృష్టి ఈ అంతర్జాతీయ క్రికెట్ ఆట మీదనే నిలిచింది. ఒక పక్క ఈ 2025 ఛాంపియన్స్ ట్రోఫీ ఎడిషన్ కు పాకిస్తాన్ ఆతిథ్యమివ్వడం, పీసీబీ ఎంతగా బతిమాలిన సరే బీసీసీఐ భారత్ పాకిస్తాన్ లో ఆడటానికి ఒప్పుకోకపోవడం , దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో భారత్ ఆడే మ్యాచ్లను దుబాయ్లో నిర్వహించేలా, మిగతా దేశాలు ఆడే మ్యాచ్లను పాకిస్తాన్లో నిర్వహించేలా ఒప్పందం చేసుకోవడంతో పాటు ఒక వేళ టీమిండియా ఫైనల్ చేరితే ఫైనల్ మ్యాచ్ను సైతం దుబాయ్లో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ అంశాలన్నీ కూడా భారత్ ఈ సారి ఫైనల్స్ వరకూ వెళ్తుందా లేదా అన్న ఆసక్తిని మొదటి నుండి కలిగిస్తూనే ఉన్నాయి. ఒకవేళ రోహిత్ సేన ఫైనల్కు అర్హత సాధించని పక్షంలో లాహోర్లో ఆధునికీకరించిన స్టేడియంలో ఫైనల్ నిర్వహించాలని పీసీబీ నిర్ణయించింది.కానీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఎడిషన్ లో భారత్ దుమ్మురేపింది. ఆడిన అన్ని మ్యాచుల్లో గెలిచి రికార్డులు సృష్టిస్తూనే ఉంది.మరోవైపు పాకిస్తాన్ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీలో ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోయింది. బంగ్లాదేశ్తో మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో ఒక్క పాయింట్లు ఖాతాలో వేసుకొని టోర్నీ నుంచి నిష్క్రమించాల్సి వచ్చిం ది. ఆతిథ్య దేశం హోదాలో సెమీఫైనల్కు కూడా అర్హత సాధించ లేకపోవడం పాకిస్తాన్కు తొలి భంగపాటు కాగా, లాహోర్లో ఫైనల్ నిర్వహణ చేలేకపోవడం రెండో దెబ్బ.

ఇక సెమిస్ లో సూపర్ ఫైట్లో ఆస్ట్రేలియాను ఇండియా చిత్తుగా ఓడించిం ది. ఈ గెలుపుతో 2023 వన్ డే ప్రపంచ కప్ ఫైనల్ లో ఓటమికి ఆస్ట్రేలియాకు గట్టిగానే జవాబిచ్చింది. దుబాయ్ వేదికగా జరిగిన తొలి సెమిస్ లో టీం ఇండియా ఆసీస్ ను నాలుగు వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించింది. ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఆరంభంలో ట్రావిస్ హెడ్ దూకుడుగా ఆడాడు. అయితే, ఆతన్ని వరుణ్ చక్రవర్తి అద్భుతమైన బౌలింగ్ తో అవుట్ చేయడంతో ఆసీస్ ఇన్నింగ్స్ స్లో అయింది. మధ్యలో స్టీవ్ స్మిత్, అలెక్స్ క్యారీలు మంచి నాక్ లు ఆడటంతో ఆస్ట్రేలియా జట్టు 200 పరుగుల మార్కును అందుకుంది. అయి-

## ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఛాంపియన్ కాబోతుందా ?

-తే, భారత బౌలర్లు రాణించడంతో వికెట్లు పడటం ఆగలేదు. దీంతోభారత్ 264 పరుగులకు ఆలౌట్ అయింది. ఆసీస్ బ్యాటర్లలో ట్రావిస్ హెడ్ 39, స్టీవ్ స్మిత్ 73, అలెక్స్ క్యారీ 61, మార్నస్ లబుషేన్ 29 పరుగులు చేశారు. భారత బౌలర్లలో మహ్మద్ షమీ 3, జడేజా 2, వరుణ్ చక్రవర్తి 2 వికెట్లు తీసుకున్నారు. 265 పరుగుల టార్గెట్ తో బరిలోకి దిగిన భారత్కు మంచి శుభారంభం లభించలేదు. 20 పరు గుల వద్ద గిల్ వికెట్ ను కోల్పోయింది. ఆ తర్వాత 50 పరుగుల లోపే కెప్టెన్ రోహిత్ శర్మ కూడా అవుట్ అయ్యాడు. అయితే, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ లు భారత ఇన్నింగ్స్ ను చక్కదిద్దారు. అద్భుతమైన ఆట తో టీమిండియాను విజయం వైపు నడిపించారు. చివరలో కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యాలు మంచి ఇన్నింగ్స్ లతో భారత్ విజయాన్ని అందుకుంది.

1998లో తొలిసారి ఈ టోర్నీ ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ను విస్తరించేందుకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఈటోర్నీని తీసుకొచ్చింది. బంగ్లాదేశ్ వేదికగా జరిగిన ఈ టోర్నీలో దక్షిణాఫ్రికా జట్టు టైటిల్ సాధించింది. ఫైనల్లో వెస్టిండీస్ను ఓడించింది. కాగా 1998లో మొదలైన టోర్నీకి సంబంధించిన 9వ ఎడిషన్ ప్రస్తుతం పాకిస్తాన్లో జరుగుతోంది. ఇందులో అత్యధికంగా భారత జట్టు ఐదు సార్లు ఫైనల్ చేరింది. తాజా ఎడిషన్ కాకుండా.. అంతకుముందు నాలుగు సార్లు తుది పోరుకు అర్హత సాధించింది. 2000, 2002, 2013, 2017లో భారత్ ఫైనల్ చేరింది. అయితే ఇందులో 2000లో న్యూజిలాండ్ చేతిలో.. 2017లో పాకిస్తాన్ చేతిలో భారత్ ఓటమిపాలైంది. 2002లో వర్షం కారణంగా ఫైనల్ మ్యాచ్ రద్దుకాగా.. శ్రీలంకతో పాటు ట్రోఫీని పంచుకుంది. ఇక 2013లో ఫైనల్లో ఇంగ్లాండ్ను ఓడించి.. రెండోసారి ఈ టైటిల్ను కైవసం చేసుకుంది.

ఇక ఇప్పటి విషయానికి వస్తే ఇప్పటి వరకు ఇండియా అద్భుతంగా ఆడిం ది. కాని ఈ ఫైనల్ లో మాత్రం భారత్ కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి,అలాగే పకడ్బందిగా ఆడాలి.ఈ 2025 లో ఆడిన అన్ని మ్యాచుల్లో టాస్ మనకు ప్రతికూలంగానే ఉంది,కాని ఫలితం మాత్రం అనుకూలంగా వచ్చింది. ఇక ఫైనల్ లో టాస్ అనుకూలించినా,ప్రతికూలించినా సరేబీ టీం ఇండియా ప్రధానంగా దృష్టి పెట్టాల్సిన విషయం బౌలింగ్. ఇప్పటి వరకు జరిగిన నాలుగు మ్యాచుల్లో భారత్ బౌలింగ్ వ్యూహాలను ఈ నేపథ్యంలో గమనిం చాలి. పాకిస్తాన్, బంగ్లాదేశ్ తో ఆడిన రెండు మ్యాచ్ లలోముగ్గురు స్పిన్నర్లు, ముగ్గురు బ్యాటర్లతో టీం ఇండియా రంగంలోకి దిగి, విజయాన్ని సాధించింది. దాని తర్వాత గ్రూప్ దశలో జరిగిన మ్యాచ్ లలో కూడా పేసర్ ను పక్కన పెట్టి నలుగురు స్పిన్నర్లను బరిలోకి దింపింది. ఇక్కడ కివీస్ పై విజయం సాధించడానికి ఇదే అస్త్రం ఉపయోగపడింది. తర్వాత ఆస్ట్రేలియా విషయంలోనూ ఇదే పునరావృతమైంది. కివీస్ పైనే ఐదు వికెట్లు తీసిన వరుణ్ చక్రవర్తిని మళ్ళీ ఫాం లోకి తీసుకువస్తే, ఇప్పటికే వరుణ్ చక్రవర్తి ఆడే పద్ధతి తెలుసు కాబట్టి దానికి ధీటుగా ఆడటానికి న్యూజిలాండ్ సిద్ధంగా ఉంటుందా?లేదా అన్నది కూడా ఇప్పుడు ప్రధాన అంశంగా మారింది.అలాగే షమ్మిని, హార్దిక్ని ఎదుర్కోవడంలో కొంత న్యూజిలాండ్ బ్యాట్స్ మెన్ కొంత తడబడుతున్నారన్నది ఇప్పటికే స్పష్టమైన విషయం. కులదీప్ యాదవ్, రవీంద్ర జడేజా,అక్షర పటేల్ ,హర్షిత్ రానాల బౌలింగ్ వ్యూహాల గురించి న్యూజిలాండ్ జట్టుకు ఎంతోకొంత అవగాహన ఉంది. పిచ్ స్లో అవ్వడం వల్ల ఎవరి బౌలింగ్ ఎప్పుడు ఎలా మారుతుంది బ్యాట్ పైకి వస్తుందా లేక వైడ్ గా మారుతుందా అనేది చెప్పలేని అంశంగా మారింది. ఇంకో ముఖ్యమైన విషయం ఫీల్డింగ్. గత మ్యాచులలో ఫీల్డింగ్ విషయంలో మనం ఎన్నో వైఫల్యాలని చూసాము. ఫైనల్ మ్యాచ్ లో ఫీల్డింగ్ చాలా కీలకమైన విషయం. ఫైనల్ మ్యాచ్ లో ఫీల్డింగ్ కట్టుదిట్టం ఉంటేనే ఒక్క పరుగు కూడా రాని వ్వకుండా ఉంటేనే చాలా కీలకమైన మార్పులు జరిగే అవకాశం ఉంది. ఎందుకంటే ఫైనల్ మ్యాచ్ లో ప్రతి రన్ ఎంతో కీలకమైంది. ఏ క్యాచ్ ని మిస్ చేయకుండా ఉంటేనే మనం గెలిచే అవకాశాలు ఎక్కువ ఉంటాయి. ఒక్క క్యాచ్ మిస్ చేసినా బ్యాట్స్ మెన్ దూసుకుపోయినట్టే. కనుక,ఫీల్డింగ్ మీద ఈ ఫైనల్ లో టీమిండియా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. చివరగా గత అనుభవాల దృష్ట్యా చూస్తే రోహిత్ శర్మ మీద విమర్శలు అయితే వస్తూనే ఉన్నాయి. రోహిత్ శర్మ ఎక్కువసేపు క్రీజ్ లో ఉండే ప్రయత్నం చేస్తున్నాడా లేక ఏదో ఒత్తిడిలో ఆడేసి వెళ్ళిపోతున్నాడా అన్న విషయం మీద ఎన్నో వాదనలు వినిపిస్తూ ఉన్నాయి. నిన్నటి వరకు కూడా విరాట్ కోహ్లిని ఎంతోమంది ట్రోల్ చేసారు,ఆటను ఇక రిటైర్ అవ్వడం మెరుగని కూడా వ్యాఖ్యలు చేసారు. కాని అనూహ్యంగా విరాట్ కోహ్లి ఫాం పూర్తిగా మారిపోయింది. టీం ని గెలిపించడానికి ఆటను చేస్తున్న కృషి ఫీల్డ్ లో కనిపిస్తూనే ఉంది. రోహిత్ శర్మ ఇంకా మెరుగ్గా ఆడితేనే ఫైనల్ లో భారత్ విజేత కాగలదు. ఏదేమైనా భారత్ ఇప్పటివరకు ఎంతో జోష్ ను ఆటలో ప్రదర్శించింది. వరుస గెలుపులు భారత్ ని తుది సమరంలో కూడా గెలిచేలా చేస్తాయో లేదో ఈ ఆదివారం వరకు వేచి చూడాల్సిందే!

# పర్యావరణ, వన్యప్రాణుల సంరక్షణ- కొత్త అధ్యాయంతో భారత్!



**తేజస్వి**
**హైదరాబాద్**

■ గత ప్రధానులతో పోలిస్తే మోడీ చాలా భిన్నం ■ ఎవరెన్న విమర్శలు చేసినా డిజిటల్ శకంలోకి దేశాన్ని నడిపించిన ఘనత మోడీదే ■ వన్యప్రాణుల అభయారణ్యంలో ప్రధాని పర్యటన ఆనందదాయకం ■ ఛాయా చిత్రకారునిగా ఆయన ప్రతిభ పలు చోట్ల కనిపించింది ■ జాతీయ వన్యప్రాణి బోర్డులో తీసుకున్న నిర్ణయాలు సర్వత్రా చర్చనీయాంశాలే

భారత దేశ ఇతర ప్రధానులకు, మోదికి మధ్య అన్ని విషయాల్లోనూ వ్యత్యాసం కొట్టొచ్చినట్టు కనబడుతుంది. ఎందరు ఎన్ని విషయాల్లో విమర్శించినా, డిజిటల్ శకంలోకి భారతదేశాన్ని నడిపించిన ఘనత మాత్రం మోదికే దక్కుతుంది. కేవలం ప్రతిపాదనలు,అమలుతో మాత్రమే మోది ఆగిపోలేదు, భారతీయ సమాజంలోని తన తరం వారికి,ముందు తరం వారికి, ఇంకా ముందు ఉన్న జెన్ జెడ్ వారికి అందరికి కనక్ట్ అయ్యేలా ప్రతి చర్యను ఒక ప్రణాళిక బద్ధంగా రూపొందించుకుని ముందుకు సాగడం ఆయన స్టైల్. నిన్న అంటే మార్చ్ రెండున ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా గుజరాత్ లోని జునాఘడ్ జిల్లాలోని గిర్ వన్యప్రాణుల అభయారణ్యంలో పర్యటించారు ఏదో ఒక అధికారిక పర్యటనలా కాకుండా చేతిలో కెమెరా, తలకు టోపీతో తనకు ఎంతో ఇష్టమైన పనిని ఆస్వాదిస్తూ చేస్తున్నట్టే కనిపించారు. మార్చ్ ఒకటి అంటే ఆదివారం రాత్రి గిర్ జాతీయ ఉద్యానవనంలో ఉన్న రాష్ట్ర అటవీ శాఖ అతిథి గృహం సింగ్ సదన్ కు చేరుకున్నారు, తర్వాత సోమవారం ఉదయం గిర్ వన్యప్రాణుల అభయారణ్యంకి వెళ్ళారు. ఆ అభయారణ్యంలో ఉన్న సింహాలను చూస్తూ, వాటిని కెమెరాలో బంధిస్తూ, మధ్యలో ఒక చోట జీపు ఆపి వసంతకాలంలో మాత్రమే పూసే పలాష్ పువ్వులు కోసుకుని, ఈ విశేషాలన్ని తన సోషల్ మీడియా వేదికగా అందరితో పంచుకుని,ఆ సందర్భంగా వన్యప్రాణుల సంరక్షణ గురించి, వాటిని కాపాడుకోవడానికి తాము చేస్తున్న కృషి గురించి,అలాగే ప్రతి ఒక్కరూ వన్యప్రాణుల సంరక్షణలో భాగం కావాల్సిన అవసరం గురించి చెప్పారు. లయన్ సఫారీ తర్వాత జాతీయ వన్యప్రాణి బోర్డు ఏడవ సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. జాతీయ వన్యప్రాణి బోర్డులో సిడిఎస్ , వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వన్యప్రాణి అధికారులు, రాష్ట్ర కార్యదర్శులు సహా 47 మంది సభ్యులు ఉన్నారు. సమావేశం తర్వాత, ప్రధాని మోదీ గిర్ జాతీయ ఉద్యానవన మహిళా ఉద్యోగులతో కూడా సమావేశమయ్యారు.

ప్రస్తుతం ఆసియా సింహాలు కేవలం గుజరాత్లోనే ఉన్నాయి. ఇవి 9 జిల్లాల్లోని 53 తాలూకాల్లో దాదాపు 30 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నివసిస్తున్నాయి. జునాగఢ్ జిల్లాలోని న్యూ పిపాలియాలో వన్యప్రాణుల కోసం 'జాతీయ రిఫెరల్ సెంటర్' కూడా నిర్మిస్తున్నారు. అలాగే, వన్యప్రాణులను ట్రాక్ చేయడానికి గిర్ నేషనల్ పార్క్లో ఒక పర్యవేక్షణ కేంద్రం, ఆసుపత్రిని నిర్మించారు. ఆసియాటిక్ సింహాల సంరక్షణ, నివాస ప్రాంతాల విస్తరణ, మరియు స్థానిక సమాజాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రాజెక్ట్ లయన్ ను ప్రధాన మంత్రి మోది 2020 లో ప్రకటించారు. ప్రాజెక్ట్ లయన్ ద్వారా గిర్ అడవుల్లో సింహాల నివాస ప్రాంతాలను విస్తరించడం, సురక్షిత మార్గాలను ఏర్పాటు చేయడం, మరియు సింహాల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటారు. ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం సుమారు రూ. 2,900 కోట్లను కేటాయించింది.

ఈ ప్రాజెక్ట్ లయన్ ద్వారా సింహాలను పరిరక్షించడం,వాటి సంఖ్య పెరిగేలా చూడటం చేస్తారు. నిజానికి ప్రాజెక్ట్ లయన్ ద్వారా సింహాల సంఖ్య గణనీయంగా పెరిగింది కూడా. ఈ ప్రాజెక్ట్ ద్వారా సింహాల నివాస ప్రాంతాలను విస్తరించడం ద్వారా, వాటికి మరింత సురక్షిత మరియు విస్తృత నివాస స్థలాలు అందించబడుతున్నాయి. ప్రాజెక్ట్ లయన్ ద్వారా స్థానిక సమాజాలను సంరక్షణ చర్యల్లో భాగస్వామ్యం చేయడం, వారి జీవనోపాధిని మెరుగుపరచడం జరిగింది. ఇదంతా మంచి పరిణామమే కాని ఈ ప్రాజెక్టుకి ఇప్పటికి కొన్ని అడ్డంకులు ఉన్నాయి. ఆసియాటిక్ సింహాల నివాసాల సంఖ్య ఊహించిన స్థాయిలో లేదు, కొంత సింహాల జనాభా పెరిగినాబీ అది గతంతో పోలిస్తే మెరుగ్గా ఉంటుందే తప్ప, గొప్ప సంఖ్యగా మాత్రం నిలవడం లేదు.

గత పది సంవత్సరాలలో, భారతదేశంలో జీవ వైవిధ్యం కొన్ని ప్రాంతాలలో తగ్గింది. అటవీ విస్తీర్ణం తగ్గుదల, నివాస ప్రాంతాల నాశనం, మరియు వాతావరణ మార్పులు ఇందుకు కారణాలు. అయితే, ప్రభుత్వ చర్యల ద్వారా కొన్ని ప్రాంతాలలో జీవ వైవిధ్యం మెరుగుపడింది. సంరక్షిత ప్రాంతాల విస్తరణ ద్వారా, వన్యప్రాణులకు సురక్షిత నివాస స్థలాలు అందించబడుతున్నాయి. చిరుతపులుల పునరావాసం వంటి కార్యక్రమాలు, జీవ వైవిధ్యాన్ని మెరుగుపరచడంలో సహకరించాయి. స్థానిక సమాజాలను సంరక్షణ చర్యల్లో భాగస్వామ్యం చేయడం, జీవ వైవిధ్య పరిరక్షణకు అది కూడా దోహదపడింది. ఇదంతా ప్రతి దేశంలోనూ జరిగే సహజ పరిణామమే. కాని పర్యావరణ పరిరక్షణకు భారత ప్రభుత్వం కట్టుబడి, సాధ్యమైనంత వరకు కూడా పర్యావరణాన్ని,వన్య ప్రాణులను కాపాడటానికి నిధులు సమకూరుస్తూ, వివిధ ప్రాజెక్ట్స్ ద్వారా హరిత, కాలుష్య రహిత దేశం కోసం కృషి చేస్తున్నదన్నది ఎవరూ కాదనలేని సత్యం. ఇకపోతే ప్రపంచానికే సూపర్ పవర్ గా ఉన్న అమెరికా తీసుకునే నిర్ణయాలు యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తూ ఉన్నాయి. ముఖ్యంగా ట్రంప్ అధ్యక్షుడిగా వచ్చాక ప్రతి విషయంలోనూ అమెరికా ఒక్కటే లాభ పడేలా, ఇప్పటివరకు అమెరికాతో స్నేహంగా ఉన్న దేశాల గురించి కూడా పట్టించుకోకుండా ఒక నియంతృత్వ చట్రంలో ట్రంప్ నిర్ణయాలు తీసుకుంటూ ఉండటం వివాదస్పదమవుతునే ఉంది. ఇక ఇప్పుడు తాజాగా 2025 జనవరిలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పారిస్ వాతావరణ ఒప్పందం నుండి అమెరికాను మరలా వైదొలగించారు. ఇది అమెరికా రెండోసారి ఒప్పందం నుండి బయటకు రావడం. ట్రంప్ ప్రకారం, స్వచ్ఛ ఇంధనం ఖరీదైనదని, శిలాజ ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఎనర్జీ ఎమర్జెన్సీని ప్రకటించి,బయటకు వచ్చారు.

అమెరికా పారిస్ ఒప్పందం నుండి వైదొలగడం ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అమెరికా ప్రపంచంలో అత్యధిక హరిత వాయువులను విడుదల చేసే దేశాలలో ఒకటి. అలాంటి దేశం వాతావరణ ఒప్పందం నుండి బయటకు రావడం, ఇతర దేశాలపై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అమెరికా పారిస్ ఒప్పందం నుండి వైదొలగడం వల్ల, పర్యావరణ పరిరక్షణకు అందించే ఆర్థిక సహాయం తగ్గిపోవచ్చు. ఇది అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పర్యావరణ పరిరక్షణ ప్రాజెక్టుల అమలుకు ఆటంకం కలిగించవచ్చు. అమెరికా వంటి ప్రధాన దేశం ఒప్పందం నుండి బయటకు రావడం, ఇతర దేశాల నిబద్ధతను కూడా ప్రభావితం చేయవచ్చు. ఇది గ్లోబల్ వార్మింగ్ నియంత్రణకు తీసుకునే చర్యలను బలహీనపరచే ప్రమాదం ఉంది. పారిస్ ఒప్పందం నుండి అమెరికా వైదొలగడం, గ్రీన్ టెక్నాలజీ మరియు పునరుత్పాదక ఇంధన రంగాలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చు. ఇది గ్లోబల్ మార్కెట్లో గ్రీన్ టెక్నాలజీ అభివృద్ధిని మందగించవచ్చు.అయితే, ఇతర దేశాలు తమ వంతు బాధ్యతలను నిర్వర్తించి, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండటం అవసరం.

ఈ సందర్భంగా కొంత అమెరికా తీరు ఎలా ఉన్నాసరే భారత్ మాత్రం ముఖ్యంగా మోది నాయకత్వంలో పర్యావరణ పరిరక్షణ చర్యలు అనేకం చేపట్టింది.ఇందులో భాగంగా 2015లో, మోదీ నేతృత్వంలో భారత్ మరియు ఫ్రాన్స్ కలిసి ఐ ఎస్ ఏ ని ప్రారంభించాయి, ఇది సౌర శక్తి వినియోగాన్ని ప్రోత్సహిస్తుంది. దేశవ్యాప్తంగా పరిశుభ్రతను ప్రోత్సహించేందుకు స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని భారతదేశం ప్రారంభించింది. నేషనల్ క్లీన్ ఎనర్జీ ఫండ్ ప్రాజెక్ట్ ద్వారా పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించేందుకు ఈ ఫండ్ ఏర్పాటు చేసింది. అలాగే భారత్ పారిస్ ఒప్పందానికి కట్టుబడి, తన ఉద్గారాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి. ఇది ప్రపంచానికి పర్యావరణ పరిరక్షణలో భారత్ నిబద్ధతను చూపిస్తుంది. సౌర, పవన శక్తి వంటి పునరుత్పాదక ఇంధనాల వినియోగాన్ని ఎక్కువగా ప్రోత్సహించడం ద్వారా, భారత్ తన కార్బన్ ఉద్గారాలను తగ్గించుకోవచ్చు. ఇతర దేశాలతో కలిసి పర్యావరణ పరిరక్షణలో సహకరించడం ద్వారా కూడా భారత్ , గ్లోబల్ వార్మింగ్ నియంత్రణ దిశగా పని చేయవచ్చు. ప్రజల్లో పర్యావరణ అవగాహన పెంపు ద్వారా, పర్యావరణ పరిరక్షణ చర్యలు కూడా ముమ్మరం చేయాలి. ఇప్పటికే ఈ దిశగా భారత్ పని చేస్తున్నప్పటికీ,అమెరికా ప్రతికూల కార్యాచరణ వల్ల ఇంకా కట్టుదిట్టమైన చర్యలతోబీ మిగిలిన దేశాలను కూడా కలుపుకుని సమిష్టిగా జీవ వైవిధ్య, పర్యావరణ పరిరక్షణ దిశగా


# ఓడింది వాదం కాదు! ఎమ్మెల్సీల్లో గెలిచింది సంఘం కాదు!!

**ప్రభాకర్ కస్తూరి**
**9440970454**

■ ఎన్నడూ లేనట్టు పూర్తి రాజకీయ రంగు పులుముకున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ■ ఉపాధ్యాయ సంఘాల్లో నాయకులు పార్టీలతో అంటకాగిన వైనం ■ ఎజెండా లోకి అవసరమైన అవకాశవాద విధానాల రాక ■ సాధారణ ఎన్నికల తీరుగా డబ్బు వెదజల్లినా ఫలితం శూన్యం ■ గత హామీలు విస్మరించడం వల్లే నేడు అనూహ్య ఫలితాలు

నల్గొండ ,కరీంనగర్ ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికల ఫలితాలు విచిత్రంగా అనూహ్యంగా వచ్చాయి .అటు కరీంనగర్ ఇటు నల్గొండ నియోజకవర్గంలో చాలా విచిత్రంగా టీచర్లు కాని వాళ్ళు ఎమ్మెల్సీలుగా పోటీ చేయడం ఒక వింత అయితే. టీచర్ల తో ఆయా సంఘాలు బలపరిచిన వ్యక్తులు ప్రచారంలో పాల్గొంటూ విద్యారంగ సమస్యల్ని పాఠశాలలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటు న్నటు వంటి వృత్తిపరమై నటు వంటి సమస్యలను అజెండాగా గతంలో ప్రచారం చేసే వారు. కానీ ఇప్పుడు టీచర్లకు విద్యారంగానికి సంబం ధం లేని వ్యక్తులను పోటీలో నిలిపి విచ్చలవిడిగా డబ్బు మద్యం మందు పార్టీలు ఏర్పాటు చేసి టీచర్లను తప్పుదారి పట్టించడం వ్యవస్థీకృతంగా మారిపో యింది.విద్యారంగంతో సంబంధం అనుబంధం ఉన్నటువంటి వ్య క్తులు, సంఘాలు ఆ సమస్యలను ప్రచారం చేస్తూ ఓట్లు అడుగుతుండేవారు.ఇప్పుడు ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు రాజకీయరంగును సంతరించుకున్నవి. అందులో భాగంగా ఆయా ఉపాధ్యాయ సంఘాల్లో నాయకులుగా చలామణి అయిన వాళ్ళు, లేక ఆయా రాజకీయ భావజాలం కలిగిన వ్యక్తులు పోటీలో నిలిచి తమ అనుకూలమైన అవసరమైన అవకాశవాద విధానాలను ఎజెండాలోకి తీసుకొచ్చారు. విచిత్రమైన అసలు విషయం ఏమంటే ప్రభుత్వ విద్యారంగాన్ని నామ రూపా లేకుండా నాశనం చేయడానికి కారణం ఉన్న ప్రైవేటు యాజమాన్యాలకు సంబంధించిన వ్యక్తులు ఎన్నికల్లోకి వచ్చి డబ్బు వెదజల్లి తమ వేలుతో తమ కంటినే పొడిచే అవకాశవాద వేదికగా ఎమ్మెల్సీ ఎన్నికలు తయారయ్యాయన డానికి ఇప్పుడు జరిగిన తీరు నిదర్శనం.ఇందుకు గొడ్డలికి కామగా ఉపయోగపడిన కర్ర లా తమ కొమ్మను తామే నరుక్కునే దుస్థితిలోకి టీచర్లను విద్యారంగాన్ని నెట్టి వేశారు.

ఉపాధ్యాయుల సంక్షేమమే మా విధానమని ,మాకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని రాజకీయాలు చేయమని చెప్పి పోటీలో పాల్గొన్న ప్రముఖ ఉపా ధ్యాయ సంఘం నాయకులు గతంలో ప్రభుత్వాలకు మద్దతు బహిరంగంగా తెలియజేసిన స్థితి గుర్తు చేసుకోవాల్సింది. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే మా కర్తవ్యం అని ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వాళ్లు సిపిఎస్ ను రద్దు చేపించి, ఓ పి ఎస్ ను అమలు చేపిస్తామని, మోడల్ స్కూల్ సర్వ శిక్ష అభియాన్ సిబ్బందికి రెగ్యులర్ వేతనాలు ఇప్పిస్తామని, ఎప్పుడో ఆగిపోయిన ఉమ్మడి సర్వీసు రూల్స్ మళ్లీ తీసుకొస్తామని, 317 జీవో బాధితుల గోడు పరిష్కరిస్తామని, 30% పిఆర్సి ని ,బకాయి పడ్డ ఐదు డిఏలను, పేరుకుపోయిన జిపిఎఫ్ తదితర నిధులను ఇప్పిస్తామని చాలా చాలా వాగ్దానాలే చేశారు. కానీ ఏ ఒక్కరూ ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలో కంటే ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం ప్రభుత్వ పాఠశాలలు మూతపడేటువంటి స్థితిని గాని పాఠశాలలో కొనసాగుతున్నటువంటి విద్య పట్ల గానీ విద్యార్థుల భవితవ్యం పట్ల కానీ టీచర్ల వృత్తిపరమైన సాధకబాధకాలు పెద్దగా చర్చకు రాలేదు. అవి నిజానికి అనవసరమైన అంశాలుగా ఎన్నికల్లో ఎజెండానే కాలేదు. బోధనా పద్ధతులు సిలబస్ తెలుగు మీడియం నుంచి ఆంగ్లమీడియం లోకి మారడం వల్ల టీచర్లు పడుతున్న ఇబ్బందులు, ప్రమాణాలు లేని పాఠశాల భౌతిక వనరులు వసతులు విద్యార్థుల్లో పెరలేగిపోతున్న వివిధ ధోరణలు టీచర్లపై దాడులు, మంచి భోజనం పెట్టలేదని మంచినీళ్లు లేవని మరుగుదొడ్లు లేవని గత కొంతకాలంగా సమస్యల ఊబిలో కూరుకు పోయిన విద్యారంగం కొందరికే ఆజండా కాకుండా పోయింది. దాని పర్యవసానంగానే కొన్ని సంఘా లు నాయకులు డబ్బులు పంచు గెలవచ్చని ధీమాతో దానికి తోడు వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల సందర్భంలో ప్రజలను మభ్యపెట్టి నట్టుగానే ప్రలోభపెట్టినట్టుగానే టీచర్లను ఆ వైపు నెట్టే ప్రయత్నం చేశారు. వాటిని అందుకోవడానికి అర్రు లు చాచటానికి సిద్ధంగా ఉన్న ఓ పది శాతం టీచర్లను చూపి మొత్తం టీచర్లు దిగజారి పోయినట్టుగా నిన్నటి ఎన్నికల ఫలితాలు అనంతరం అందరూ వ్యాఖ్యానించడం బాధాకరంఅట్లా ఎన్నికల ఫలితాలను విశ్లేషించి నప్పుడు దాదాపుగా సంఘాలకు ఉన్న బలాబలాల మేరకు వాళ్లకు రావలసిన ఓట్లు మొదటి రౌండ్లు వచ్చాయి. ఏ ఉపాధ్యాయ సంఘం ఎన్ని జిమ్మిక్కులు వేసినా ఈ రాజకీయ పార్టీ జెండాలతో ప్రచారంలో తిరిగిన ఒక్కరు కూడా సగానికి పైగా ఓట్లు సంపా దించుకోలేకపోవడం ఆయా అభ్యర్థుల వాళ్ళ పార్టీ విధానాల పట్ల ఉపాధ్యా యులు ఎంత సునిశితంగా ప్రవర్తిం చారో తెలుస్తూనే ఉంది. ప్రభుత్వ ఉపాధ్యాయులు మా సంఘ సభ్యులే కనుక ఎలాగూ వేస్తారని



కొన్నిచోట్ల వాళ్లకు డబ్బులే పంచలేదని వాపోయిన మాట నిజం. డబ్బులు పంచినా తమ తమ సంఘాల విధానాలను కాదనలేక ఆయా సంఘాల విధానాల కట్టుబడి ఓట్లు వేసిన వాళ్ళు ఉన్నారు. తనకున్న ప్రైవేటు విద్యాసంస్థల్లో కొందరికి తమకున్న డబ్బు ఆధిపత్యం అధికారంతో ఓట్లు నమోదు చేయించి డబ్బులు పంచి గెలవాలన్న ప్రయత్నాన్ని కూడా కొంతవరకు ప్రభుత్వ ఉపాధ్యాయుల నిలువరించగలిగారు. అయినా రెండవ ప్రాధాన్యత ఓటు వేసిన తీరు చూస్తేనే ప్రభుత్వ టీచర్లు అధ్యాపకులు ఏ రకంగా విద్యారంగం పట్ల అభ్యర్థులు విధానాల పట్ల ఆలోచించారో ఫలితాల్లో కనపడుతున్నది. ఓటు ఎవరికి వేసినా శాసనమండలి లో వీళ్ళు ఎంత వీరోచితంగా మాట్లాడినా ప్రభుత్వ విధానాలను విద్యారంగం పట్ల వాళ్లు అనుసరిస్తున్న అపసవ్య విధానాలను ఒకరో ఇద్దరో ఎమ్మెల్సీలు ఆపలేరు అడ్డుకోలేరు. మళ్లీ ఆ విధానాలు ఆపాలన్నా అడ్డుకోవాలన్న ఉపాధ్యాయుల యొక్క పోరాటాలు చైతన్యమే నిలువరిస్తుంది. ఆ సత్యం తెలిసిన వాళ్ళు గానే ఎవరికి ఊపునిచ్చే మద్దతును గాని ఓటును గాని వేయలేదు. నిజానికి డబ్బుకో మద్యానికి కులాన్నో వాడుకున్న వాళ్ళ కన్నా వామపక్ష అభ్యర్థులు మూడవ స్థానంలో ఉన్నా వాళ్లకు వచ్చిన ఓట్ల శాతం గాని ఆ అభ్యర్థులకు ఓట్లేసిన టీచర్ల చైతన్యం కానీ తీసివేయడానికి వీలు లేదు.చాలా విచిత్రంగా అధికారంలో ఉన్న పార్టీలు వీళ్లు తమ అభ్యర్థులని ప్రకటించి స్వయంగా రాజకీయ పార్టీలే సాధారణ ఎన్నికల్లో టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రచారంలో పాల్గొని ఒకచోట గెలిపించుకొని మరోచోట ఓడిపోవడం చూశాం. కరీంనగర్ గెలుపులో బీసీ వాదాన్ని నల్గొండ ఓటమిలో బీసీ వాదాన్ని వాడుకొని ప్రచారంలో పెట్టి రెచ్చగొట్టాలని చూసిన శక్తుల ప్రయత్నం తేలిపోయింది. అందుకు ప్రధాన కారణం టీచర్లు విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలు సామాజికంగా ఉన్న అంతరాలకు సంబంధించినది కాదు. రాజకీయ ప్రలోభాల కు లొంగేది అంతకన్నా కాదు. పైరవీ ల ద్వారానో ప్రభుత్వం దగ్గర కాళ్లా వేళ్ళా పడో తమ సమస్యల్ని పరిష్కరిస్తారు అన్న విశ్వాసంతో కొందరు, ఇన్నేళ్లుగా సర్వీసులో ఉన్న టీచర్లు ఏదో ఒక ఉపాధ్యాయ సంఘం సభ్యులుగా ఉండటం సంఘ విధానాలను గాని ఆ సంఘానికి ఉన్న నిబద్ధత పట్ల చీలిపోని ఓట్ల వల్ల బిసి అభ్యర్థి గెలిచిన ఓడిన ఆ ఓటమికి ఈ గెలుపుకు బీసీ వాదం కారణం కాదన్నది గుర్తించాలి. బీసీ వాదం ఓడిపోయిందని, మా సంఘమే గెలిసిందని సంకలు గుద్దుకునే అంత ఉత్సాహంగా ఫలితాలు ఏమి లేవు.

మొత్తం ఉపాధ్యాయ వర్గంలో కేవలం 10 శాతం ఓట్లు ఉన్నటువంటి ఉన్నత పాఠశాలలకు సంబంధించిన కళాశాల సంబంధించిన ఓటర్లు మాత్రమే ఈ తీర్పునిచ్చారు. ప్రైమరీ ఉపాధ్యాయులకు ఓటు హక్కు లేనే లేదు. ప్రైవేటు టీచర్లు తమ యాజమాన్యాల మెప్పు కోసం ఎట్లాగూ వారికి అనుకూలమైన ఓటును వేశారు. తమ సమస్యల పట్ల సరిగ్గా స్పందించలేదు అనుకున్న వాళ్లకు వ్యతిరేకంగా ఓటు వేయడం, ఫలానా వ్యక్తి అయితే మా సమస్యల గురించి మాట్లాడారని ,మాట్లాడతారనే విశ్వాసంతో ఓట్లు వేసిన వాళ్ళు ఉన్నారు.

ఇలాంటి స్థితిని పరిశీలించకుండా కేవలం తను ఉన్న ఉపాధ్యాయ సంఘాన్ని వదిలేసి బీసీ అయినా బీసీ వాదాన్ని జెండాకు ఎత్తుకున్నా ఓడిపోతే బీసీ వాదం ఓడిపోయినట్టు, కరీంనగర్లో బీసీ అభ్యర్థి అయినంత మాత్రాన ఆయన టీచర్ కాకపోయినా ఎమ్మెల్సీ కాగలగటానికి కారణాలు బిసి నాయకులు మద్దతు ఇవ్వడం వల్ల జరిగిందని గాని అనుకోవడానికి వీల్లేదు. అయితే అక్కడ ఇక్కడ బీసీ అయినంత మాత్రాన మద్దతు ఇవ్వడం గెలుపొందడం సాధ్యం కాదని తేలిపోయింది. సరియైన ముందు చూపు లేకుండా బీసీ వాడైతే చాలు ఏ పార్టీ వాడైతే నేమి గతంలో ఏమి చేస్తేనేమీ అన్నట్టుగా మద్దతు ఇవ్వడం బీసీ వాదానికి అసలు దెబ్బ.

బీసీ వాదం బీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్నటువంటి ఒక విషాద చరిత్ర. వాళ్ల వాటాకు తగ్గట్టు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో వాటా ఇవ్వాలన్నది ఒక ప్రజాస్వామికమైన డిమాండ్. దానికోసం పోరాటం అనేది ఒక ప్రజాస్వామిక హక్కు. దాన్ని మొత్తం సమాజంలో ఒక శాతం లేని ఉపాధ్యాయులతో ముడి పెట్టి బీసీ వాదం ఓడిపోయింది అనటం అర్థరహితం. పోటీ చేసిన అభ్యర్థులు వేర్వేరు ఉపాధ్యాయ సంఘాల నాయకులైన వాళ్లు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వాళ్లే అయినా ఆ సంఘాల్లో అనేకమంది బీసీ నాయకత్వం ఎస్సీ ఎస్టీలు ఉన్నారు అన్నది వాస్తవం. తనకు టికెట్ రాలేదన్న సాకుతో బీసీ వాదాన్ని భుజానేసుకుని బయటికి వెళితే అలాంటి బీసీ నాయకులు ఇద్దరికీ ప్రైవేట్ కార్పొరేటు స్కూల్స్ ఉన్న యజమానికి బీసీ నాయకులు అనుకునే .. ఇంటలెక్చువల్స్ మద్దతిచ్చి రాజకీయ అంశంగా మార్చడం గాని, కొన్ని రాజకీయ పార్టీలు టీచర్ల అంశాల్లో జొరబడి తమ రాజకీయ విధానాల్ని ప్రచారం చేసుకోవాలని కోవడం విద్యారంగానికి ఉపాధ్యాయ వర్గానికి మంచిది కాదు. మన ఓటు మనవాళ్ళకే వేసుకోవాలని ఇద్దరికీ మద్దతు ఇవ్వడం ఎలాంటి బహుజనవాదము సమీక్షించుకోవాల్సి ఉంది.అట్లాగే ఒక సంఘానికి నాయకునిగా ఎన్నికైన అతను మొదటి రౌండ్లో సాధించినది కేవలం ఇరవై శాతం ఓట్లు కూడా సాధించలేక పోయారు.

ఎలిమినేషన్ ప్రాసెస్ లో మిగిలిన ముగ్గురు లో వచ్చిన రెండవ ప్రాధాన్యత ఓటు వాళ్ళని అది కూడా సగానికి చేరని అంటే మెజారిటీగా ఉపాధ్యాయులకు వ్యతిరేకమైన అభ్యర్థిగానే గెలుపు సాధించినట్లు కనిపిస్తున్నది. అంతేగాని ఆయన గెలుపు ఆ సంఘం యొక్క గెలుపు కాదని ఉపాధ్యాయుల యొక్క ఆంతరంగిక విధానాల పర్యవ సానమేనని గుర్తించవలసి ఉన్నది. ఈ ఫలితాలు బీసీ వాదానికి ఓటమి కాదు, గెలిచిన నాయకుని సంఘానికి విజయం కాదు అని గుర్తించాలి. ఈ విజయం వెనుక కూడా విద్యారంగపు దుస్థితి టీచర్ల పరిస్థితికి సంకేతం అని గుర్తించవలసి ఉంది. బీసీ వాదం ఓడిపోయిందని మెజా రిటీ అభ్యర్థులు కృంగిపోకుండా ఎన్నికల్లో ఏదో ఒక స్థాయిలో ఉపాధ్యాయుల ఆధా రాలను గెలుపొందిన వాళ్లు కూడా ఇవాళ తమ ముందున్న కర్తవ్యం వాళ్లు చెప్పిన నినాదాలను విధాన రూపంలోకి తీసుకొచ్చే ఒక పోరాటాన్ని కొనసాగించవలసి ఉన్నదినన్ను ఎన్నుకుంటే తెస్తానన్న ముప్పయి ఫిట్మెంట్ పిఆర్సి కానీ ఇతర ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలను గాని మండలి లో మాట్లాడుతారో బజారులో కొట్లాడుతారో ముఖ్య మంత్రి కాళ్ళా వెళ్ళా పడి ఒప్పిస్తారో ఇవాళ వాటికోసం ప్రయత్నించడం ద్వారా ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టవలసినది. కొద్దిమంది ఉపాధ్యాయులు చేసిన పనికి, ఆ స్థితికి నెట్టివేసిన నాయకుల ఆయా సంఘాల వైఖరిని తప్పుపట్టి ఆ ప్రలోభాలకు గురైన టీచర్లను నిందించడం సభవే కానీ మొత్తం ఉపాధ్యాయ లోకాన్ని దిగజారి పోయిందని వాట్సాప్ లలో పోస్టులు పెట్టడం సరి అయినది కాదు.రాజకీయాలకు అతీతంగా విద్యారంగంలో టీచర్లు భవిష్యత్ తరాన్ని నిర్మించవలసిన వాళ్లురాజకీయ పార్టీల ప్రలోభాలకు ప్రమేయాలకు లొంగిపోకుండా విద్యారంగా ఉపాధ్యాయ ఉన్నతికి పాటుపడవలసి ఉంది. గెలిచిన అభ్యర్థి అయినా ఇవాళ విద్యారంగం ఎదుర్కొంటున్న టువంటి ప్రధానమైన సమస్యల్ని, ప్రభుత్వ విద్యారంగానికి గొడ్డలి పెట్టు గా మారిన ప్రైవేటు కార్పొరేట్ విద్యారంగాన్ని వీలైతే శాసనమండలిలో తమ పార్టీ విధానాలలో మార్పించవలసి ఉంది.2004 తర్వాత నియామకమైన ఉపాధ్యాయ ఉద్యోగులకు సంబంధించిన సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించడం అది కేంద్ర ఆధీనంలో ఉన్న అభ్యర్థిగా ఎంపికైన ఆయన భుజస్కందాల మీద ఉందని గుర్తించాల్సి ఉంది. అంతిమంగా ఎమ్మెల్సీ లోకి అడుగుపెడుతున్న ప్రతినిధులు వాళ్ళు ప్రచారం చేసిన నినాదాలు ఆచరణ రూపం దాల్చేటట్టుగా పనిచేయవలసి ఉంది.

# పన్నులతో ప్రపంచ యుద్ధం మొదలెట్టిన అమెరికా

డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షతన అమెరికా ప్రపంచ స్థాయి యుద్ధానికి పచ్చజెండా ఊపింది.అది గన్నులతో కాదు.పన్నులతో.. సుంకాలతో. సాంప్రదాయకంగా ఆయుధాలతో కాదు.వాణిజ్యంతో.ఉద్దేశ్యం ఒకటే.విజేతగా నిలవాలని.ఉద్దేశ్యం నెరవేరుతుందో,లేదో కానీ యుద్ధరంగంలో ప్రకంపనలు అయితే సృష్టిస్తోంది.ప్రత్యర్థిగా ఏదో ఒక దేశమో కాదు,ప్రపంచ మంతా ప్రత్యర్థులుగానే భావిస్తోంది.మళ్ళీ అమెరికా ని ఘనమైన దేశంగా నిలబెడతానన్న ట్రంప్ తన ప్రతిన కు ఇలా రూపమిస్తున్నారు.మొదట చైనా,కెనడా,మెక్సికో ల దిగుమతులపై పన్నులు పెంచారు.భారత్ కు సైతం ఇదే తరహా ట్రీట్మెంట్ తప్పదన్నారు.కెనడా, మెక్సీకోల ఉత్పత్తులపై ప్రకటించిన పాతిక శాతం పన్ను ని తాత్కాలికంగా వాయిదా వేసినా చైనాకు త్వరలో పది శాతం అదనపు పన్ను తప్పదన్నారు.చైనా ఢీ అంటే ఢీ అంటుంది.అమెరికా నుండి వచ్చే దిగుమతులపై సుంకాలు పెంచింది.ప్రస్తుతానికి అమెరికా భారత్ కి హెచ్చరికలు జారీ మాత్రమే చేసినా,త్వరలో హెచ్చివేతలు తప్పవు.ఫలితంగా ప్రపంచ వాణిజ్యం మార్పు కి లోనవుతుంది.మారిన సమీకరణాలతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, వస్తు,సేవల సరఫరా కుదుపుకి లోనవుతాయి.

అమెరికా స్వీయ ఆర్థిక రక్షణ విధానం పాటిస్తే తప్పేమిటి,అది వారి హక్కు అనిపించవచ్చు.కాదనలేం.కానీ దేశాల నడుమ ఉన్న,ఉండాల్సిన వాణిజ్య ఒప్పందాలను ఒక్క ఉదుటున మార్చితే దుష్పరిణామాలు తప్పవు.బలహీనమైన దేశాలకు రక్షణ ఉండదు.ఉదాహరణకు అమెరికా తాను రైతులకు విపరీతంగా రాయితీలు ప్రోత్సాహకాలు ఇచ్చి పండించిన పంటల్ని వేరే దేశంలో చౌకగా డంప్ చేస్తే అక్కడి స్థానిక రైతులు నష్టపోతారు.వ్యవసాయం కుదేలౌతుంది.అలా జరిగిపోయాక,ఆ దేశం అమెరికాపై,లేదా అలాంటి వేరే దేశంపై ఆధారపడడం పెరిగిపోతుంది.అప్పుడు అమ్మినోడిదే ఆఖరి మాట అవుతుంది. ఉత్పత్తులపై మోనోపలి ఏర్పడి మిగతా దేశాలు నష్టపోతాయి.అందుకోసమే దేశాల మధ్య న్యాయమైన వాణిజ్య ఒప్పందాలు ఉండాలి.ఇరువురికీ మేలు జరగాలి. పోనీ ఈ విధానం ద్వారా అమెరికా ప్రజలు బాగుపడతారా అంటే చెప్పడం కష్టం.దిగుమతులపై సుంకాలు పెరగడం,సరఫరా తగ్గడంతో ద్రవ్యోల్బణం పెరిగి,వస్తువులు ప్రియమౌతాయి.అసలే ఆ దేశానికి దిగుమతులపై ఆధారపడడం ఎక్కువ.ఇలా ఇరువురికీ నష్టం కలిగించే యుద్ధానికి ట్రంప్ సిద్ధపడ్డారు.ప్రస్తుతానికి తమ అవసరాలకు, ఎగుమతులకువేరే ఇతర మార్కెట్ లను చూసుకోవడం, ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకోవడం,ఎదురు పన్నులతో అమెరికా ను ఢీకొట్టడం ఒకటే మన దేశంతో సహా ఇతర దేశాల ముందున్న ఆప్షన్.

**డా.డి.వి.జి. శంకరరావు, మాజీ ఎంపీ, 9440836931.**

# పంజాబ్‌లో భారీ కుట్ర భగ్నం

● ముగ్గురు బబ్బర్ ఖల్సా ఉగ్రవాదుల అరెస్ట్ ● పంజాబ్‌లో బబ్బర్ ఖల్సా ఉగ్రసంస్థకు చెందిన ముగ్గురు ● వ్యక్తుల అరెస్టు వీరికి అమెరికా, గ్రీస్, పాక్‌లోని ఖలిస్థానీ సంస్థలతో సంబంధాలు

పంజాబ్: పంజాబ్‌లో హత్యలకు ఖలిస్థానీ సంస్థ బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ పన్నిన కుట్రను ఇంటెలిజెన్స్, పోలీసులు భగ్నం చేశారు. ముగ్గురు ఉగ్రవాదులను అరెస్టు చేసి భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. నిందితులను జగ్‌రూప్ సింగ్ అలియాస్ జగ్గా, సుఖ్‌జిత్ సింగ్ అలియాస్ సుక్కా, నవ్‌ప్రీత్ సింగ్ అలియాస్ నవ్‌లుగా గుర్తించారు. వీరి నుంచి అత్యాధునిక గ్లాక్ 9ఎంఎం పిస్టోల్, ఒక మ్యాగ్జైన్, పీఎక్స్5 స్ట్రామ్ పిస్టోల్, ఒక మ్యాగ్జైన్, ఒక దేశీయ తయారీ 30 బోర్ గన్, మరో దేశీయ తయారీ 32 బోర్ తుపాకీ, తూటాలను స్వాధీనపర్చుకొన్నారు. ప్రాథమిక దర్యాప్తులో అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే గురుప్రీత్ సింగ్ అలియాస్ గోపీ నౌషహరియా వీరి హ్యాండిలర్‌గా గుర్తించారు. అతడు పాక్ కేంద్రంగా పనిచేసే ఖలిస్థానీ ఉగ్రవాదులు హర్విందర్ సింగ్ రిండా, గ్రీస్ కేంద్రంగా పనిచేసే లాడి బకాపురియాకు అత్యంత సన్నిహితుడు. తాజాగా నిందితులపై అమృత్‌సర్‌లో కేసు నమోదు చేశారు. మహా కుంభమేళాలో ఉగ్రదాడికి పథకం వేసిన ఉగ్రవాది లాజర్ మసీహ్‌ను ఉత్తర్‌ప్రదేశ్‌లోని కౌశంబిలో అరెస్టు చేశారు. అతడికి ఐఎస్ఐ, బబ్బర్ ఖల్సాతో సంబంధాలున్నాయి. గతంలో ఆయుధాలు, హెరాయిన్ స్మగ్లింగ్ కేసులో ఒకసారి జైలుకు వెళ్లిన మసీహ్.. అనారోగ్యంతో చికిత్స పొందుతూ 2024 సెప్టెంబరు 24న ఆసుపత్రి నుంచి పారిపోయాడు. తర్వాత సోనీపత్, ఢిల్లీలో తలదాచుకున్నాడు. గతంలో పీలీభిత్‌లో ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన వినేశ్‌సింగ్ అలియాస్ రవితో అతనికి సంబంధాలున్నాయి. అమెరికాలో ఉంటున్న ఖలిస్థాన్ ఉగ్రవాదితో,ఖతార్‌లో తలదాచుకుంటున్న మరో ఉగ్రవాదితోనూ సంబంధాలు కొనసాగిస్తున్నాడు. అతని కదలికలపై సమాచారంతో కౌశాంబిలోని కోఖ్రాజ్ ఠాణా పరిధిలో పంజాబ్ పోలీసులతో కలిసి ఉత్తర్‌ప్రదేశ్ ఎస్‌టీఎఫ్ బృందం సభ్యులు గురువారం తెల్లవారు జామున 3.30 గంటలకు దాడి చేసి పట్టుకున్నారు. అతని నుంచి మూడు గ్రనేడ్లు, రెండు డిటోనేటర్లు, విదేశీ తయారీ పిస్తోల్, 13 క్యాట్రిడ్జ్‌లు, పేలుడు స్వభావమున్న పౌడర్, సిమ్ లేని ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మహాకుంభమేళాలో భద్రత ఎక్కువగా ఉండటంతో అతడి ఉగ్రదాడి ప్రణాళిక పారలేదు.



# ఆధునిక నగరంగా "సిల్వాస్సా

● హవేలీలో కొత్త అవకాశాలతో వేగవంతమైన అభివృద్ధి ● దాద్రా మరియు నగర్ హవేలీ; డామన్ - డయ్యూ మనకు వారసత్వ ప్రాంతాల ● ఇప్పటికే సిల్వాస్సాలో 2580 కోట్లు పెట్టబడులు ● గిరిజన వర్గాలకు ఎంతో ప్రయోజనకరంగా నమో ఆసుపత్రి ● పిల్లలు స్మార్ట్ తరగతుల్లో విద్యనభ్యసించడం నాకు గర్వకారణం ● సిల్వాస్సాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆరంభించిన ప్రధాని మోడీ





సిల్వాస్సా : సిల్వాస్సా ఆధునిక నగరంగా అభివృద్ధి చెందుతోందని, ఈ నగరం కాస్మోపాలిటన్ స్వభావం దాద్రా మరియు నగర్ హవేలీలో కొత్త అవకాశాల వేగవంతమైన అభివృద్ధిని హైలైట్ చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శుక్రవారం ఆయన అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా సిల్వాస్సాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ దాద్రా మరియు నగర్ హవేలీబీ డామన్ మరియు డయ్యూ మనకు కేంద్రపాలిత ప్రాంతం మాత్రమే కాదు, మన గర్వం మరియు వారసత్వం."చిన్న నగరాన్ని ఏం చేస్తే బాగుంటుందని ప్రజలు ఆశ్చర్యపోయేవారు. కానీ దాని సామర్థ్యంపై నాకు పూర్తి నమ్మకం ఉంది. 2014 తర్వాత మా ప్రభుత్వం ఈ నమ్మకాన్ని అధికారంలోకి మార్చింది మరియు సిల్వాస్సా ఆధునిక నగరంగా వెలుగొందుతోంది. అన్ని ప్రాంతాల ప్రజలు నివసించే నగరంగా ఇది మారింది. ఈ నగరం యొక్క కాస్మోపాలిటన్ స్వభావం దాద్రా మరియు నగర్ హవేలీలో కొత్త అవకాశాలను వేగవంతం చేస్తుంది. సిల్వాస్సాలో 2580 కోట్లు పెట్టబడ్డాయి, ఇది మనకు కేవలం కేంద్ర పాలిత ప్రాంతాలు మాత్రమే కాదు, మన గర్వం మరియు వారసత్వం.

కేంద్రపాలిత ప్రాంతం దాద్రా మరియు నగర్ హవేలీ మరియు డామన్ మరియు డయ్యూలోని సిల్వాస్సాలో నమో హాస్పిటల్ యొక్క ఫేజ్ 1 ను ప్రారంభించిన తరువాత, ఈ కార్యక్రమాలు సిల్వాస్సాలోని గిరిజన వర్గాలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని అన్నారు.

"2023లో, నేను నమో మెడికల్ కాలేజీని ప్రారంభించాను. ఇప్పుడు, 450 పడకల సామర్థ్యం గల ఆసుపత్రి ప్రారంభించబడింది. నేడు, అనేక ఆరోగ్య సంబంధిత ప్రాజెక్టులకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమాలు సిల్వాస్సాలోని గిరిజన వర్గాలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయి," అన్నారాయన.

రాబోయే సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా 25,000 జన్ ఔషధి కేంద్రాలను ప్రారంభించాలనే లక్ష్యంతో తాము ముందుకు సాగుతున్నామని ప్రధాని చెప్పారు. ఇప్పటి వరకు ప్రభుత్వం రూ.6,400 కోట్ల విలువైన సరసమైన మందులను విక్రయించిందని, దీనివల్ల లబ్ధిదారులకు రూ.30,000 కోట్లకు పైగా ఆదా అవుతుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.ప్రధానమంత్రి జన్ ధన్ యోజన సహా కేంద్ర ప్రభుత్వ పథకాలను ఎత్తిచూపిన ఆయన, పథకాల విజయంతో ప్రజల్లో విశ్వాసం నెలకొందని అన్నారు.

"వన్ నేషన్, వన్ రేషన్ కార్డ్ పథకంతో, ప్రతి వ్యక్తికి ఆహారానికి హామీ లభించింది. జల్ జీవన్ మిషన్ స్వచ్ఛమైన నీటిని నిర్ధారిస్తుంది, భారత్‌నెట్ డిజిటల్ కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది. ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ప్రతి ఇంటిని బ్యాంకింగ్ సేవలతో అనుసంధానించింది.

ఈ పథకాల విజయం ప్రజలలో విశ్వాసాన్ని నింపింది, మరియు ఈ ప్రభుత్వ కార్యక్రమాలు సానుకూల ఫలితాలు చూపించాయి" అని ఆయన అన్నారు.

ప్రధాన మంత్రి ఇంకా మాట్లాడుతూ, "ఇంతకుముందు, హిందీ, మరాఠీ, ఇంగ్లీషు మరియు గుజరాతీతో సహా నాలుగు భాషలు ఇక్కడ విద్యా మాధ్యమాలుగా ఉండటం చూసి నేను సంతోషించాను. ఇప్పుడు, ప్రాథమిక మరియు జూనియర్ పాఠశాలల్లో కూడా – పిల్లలు స్మార్ట్ తరగతుల్లో విద్యనభ్యసించడం నాకు గర్వకారణం."

అంతకుముందు, దాద్రా మరియు నగర్ హవేలీలోని సిల్వాస్సాలో యుటి కోసం 2,587 కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోడీ ప్రారంభించారు మరియు శంకుస్థాపన చేశారు.

## ప్రధాని మోదీకి బార్బడోస్ ఉన్నత పురస్కారం

### మోదీ తరఫున పురస్కారాన్ని అందుకుంటున్న మంత్రి పబిత్రా మార్గేరిటా



ఢిల్లీ: కొవిడ్ కాలంలో అమూల్య సేవలు, సమర్థ నాయకత్వం అందించిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి బార్బడోస్ దేశం ప్రతిష్ఠాత్మకమైన 'ఆనరరీ ఆర్డర్ ఆఫ్ ఫ్రీడం ఆఫ్ బార్బడోస్' పురస్కారాన్ని ప్రదానం చేసింది. బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో బుధవారం ప్రధాని తరఫున మన దేశ విదేశాంగశాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గేరిటా ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ పురస్కారాన్ని మోదీకి ఇవ్వనున్నట్లు బార్బడోస్ ప్రధాని మైయా అమోర్ మోట్లీ గత ఏడాది నవంబరు 20న ప్రకటించారు. కొవిడ్ కాలంలో మోదీ అంతర్జాతీయ సహకారాన్ని పటిష్ఠపరిచారని ఆయన ప్రశంసించారు.

## లండన్‌లో జైశంకర్ ఎదుట ఖలిస్థాన్ నినాదాలు



లండన్, ఢిల్లీ: భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ వాహన శ్రేణిని లండన్‌లో ఖలిస్థాన్ అనుకూల వాదులు లక్ష్యంగా చేసుకున్నారు. బుధవారం రాత్రి ఒక సదస్సులో పాల్గొని ఆయన తిరిగి వెళ్తుండగా కాన్వాయ్‌కు అడ్డుపడేందుకు ఒక వేర్పాటువాది ప్రయత్నించాడు. భారత జాతీయ జెండాతో వచ్చి, దాన్ని అవమానించేలా ప్రవర్తిస్తూ నినాదాలిచ్చాడు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు.

భారత్‌కు వ్యతిరేకంగా, ఖలిస్థాన్‌కు అనుకూలంగా నినాదాలిస్తూ బారికేడ్లకు అవతల ఉన్న మిగతా ఆందోళన కారులను అక్కడినుంచి తరిమికొట్టారు. లండన్ ఘటనను విదేశీ వ్యవహారాల శాఖ (ఎంఈఏ) తీవ్రంగా ఖండించింది. ఢిల్లీలోని బ్రిటన్ హైకమిషన్ తాత్కాలిక రాయబారిని ఎంఈఏకి పిలిపించి తీవ్ర నిరసన తెలిపే లేఖను అందజేసింది.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న భిన్నధ్రువ ప్రపంచ తీరు భారత్ ప్రయోజనాలకు సరిపోలుతుందని జైశంకర్ పేర్కొన్నారు. 'ప్రపంచంలో భారత్ ఎదుగుదల, పాత్ర' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. శక్తిమంతమైన దేశాలకు సమానాధికారాలు ఉండే విధానం దిశగా ట్రంప్ సాగుతున్నారని వ్యాఖ్యానించారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఆవశ్యకతను తమ రెండు దేశాలూ గుర్తించాయని చెప్పారు.

## సుప్రీం న్యాయమూర్తిగా జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ



ఢిల్లీ: కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీని సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం గురువారం సిఫారసు చేసింది. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని జస్టిస్ బి. ఆర్. గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ అభయ్ ఎస్.ఓక్, జస్టిస్ విక్రంనాథ్ కొలీజియం ఈ మేరకు ప్రకటించింది.

దీనిని కేంద్రప్రభుత్వం ఆమోదిస్తే జస్టిస్ బాగ్చీ ఆరేళ్లకు పైబడి సుప్రీం కోర్టులో సేవలందించడంతోపాటు ప్రధాన న్యాయమూర్తి అయ్యే అవకాశం పొందుతారు. ఆయన గతంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా కొద్ది కాలం పనిచేశారు.

## శీష్ మహల్‌లో కూర్చొని పనిచేసే సీఎంను కాను: రేఖా గుప్తా

### గత ప్రభుత్వంపై ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా మండిపడ్డారు



న్యూ ఢిల్లీ: దేశ రాజధానిలో ఓ మీడియా సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా (Rekha Gupta) పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంపై మండిపడ్డారు. ఆమ్‌ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్నంత కాలం దేశరాజధాని అభివృద్ధికి నోచుకోలేదన్నారు. పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ (Arvind Kejriwal) ప్రజల గురించి ఆలోచించకుండా శీష్ మహల్ (sheesh mahal) నిర్మించుకోవడంలో బిజీగా ఉన్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనలా తాను మహల్‌లో కూర్చొని పని చేసే సీఎంను కానన్నారు. 24గంటలు ప్రజల మధ్యే ఉంటూ వారి కోసం పని చేసే ముఖ్యమంత్రినని చెప్పారు.

ఢిల్లీలో మహిళను సీఎంను చేయడంతో సులభంగా అధికారం తమ చేతిలో పెట్టుకోవచ్చని భాజపా నేతలు ఈ పదవిని కట్టబెట్టినట్లు వస్తున్న వార్తలపై ఆమె బదులిచ్చారు. మహిళలపై భాజపాకు ఉన్న గౌరవంతోనే దేశరాజధానికి తనను సీఎంగా నియమించారని అన్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న తనను కేవలం ప్రజలు మాత్రమే నియంత్రించగలరని తెలిపారు.

పార్టీ నేతలు కేవలం తనకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తారే తప్ప అధికారం తమ గుప్పిట్లో పెట్టుకోవాలనే ఆలోచన వారికి ఉండదని చెప్పారు. తామంతా ప్రధాని మోదీ ఆధ్వర్యంలో కలిసికట్టుగా దేశరాజధానిని అభివృద్ధి బాటలో నడుపుతామని విశ్వాసం వ్యక్తం చేశారు. "అధికారం చేపట్టిన మొదటి రోజే శీష్ మహల్‌లో ఉండబోనని చెప్పాను. ప్రజలు కష్టపడి సంపాదించుకున్న డబ్బును విశ్రాంతి, సౌకర్యం కోసం ఉపయోగించుకునే హక్కు నాకు లేదు. ఆ ఆస్తి ఢిల్లీ ప్రజలది" అని రేఖా గుప్తా అన్నారు.

ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా పనిచేసిన సమయంలో అధికారిక నివాసంగా ఉపయోగించిన బంగ్లాను 'శీష్ మహల్ (అద్దాల మేడ)'గా భాజపా అభివర్ణించింది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7 స్టార్ రిసార్ట్‌గా మార్చుకున్నారని విమర్శించింది. కేజ్రీవాల్ మోసాలకు ఆ మహల్ ఓ ఉదాహరణ అంటూ భాజపా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. ఆప్ ప్రభుత్వంపై వచ్చిన ఈ అవినీతి ఆరోపణలు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని దెబ్బతీశాయి.

## ఈడీ అధికారాలను సమర్థించిన తీర్పు పునఃసమీక్ష



ఢిల్లీ: మనీ లాండరింగ్ చట్టం కింద వ్యక్తులను అరెస్టు చేయడంతో పాటు వారి ఆస్తుల జప్తు అధికారాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కు అప్పగించడాన్ని సమర్థించిన 2022 తీర్పును పునఃసమీక్షించడంపై ఏప్రిల్‌లో నిర్ణయం తీసుకుంటామని సుప్రీం కోర్టు తెలిపింది. పునఃసమీక్ష కోరుతూ దాఖలైన పిటిషన్ వాస్తవానికి త్రిసభ్య ధర్మాసనం ముందుకు వెళ్లాలని, పొరపాటున తమ వద్దకు వచ్చిందని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్ సభ్యులుగా ఉన్న ద్విసభ్య ధర్మాసనం గురువారం వెల్లడించింది. కేంద్రం తరఫున హాజరైన తుషార్ మెహతా... ధర్మాసనం అభిప్రాయంతో ఏకీభవిస్తూ తదుపరి విచారణను ఏప్రిల్ నెలాఖరుకు లేదా మే మొదటి వారానికి వాయిదా వేయాలని కోరారు.

**బెయిల్ పిటిషన్ల విచారణలో జాప్యం సరికాదు...**

వ్యక్తుల స్వేచ్ఛకు సంబంధించిన కేసుల్లో విచారణను దీర్ఘ కాలానికి వాయిదా వేయడం, పిటిషనర్లు అప్పటి వరకు నిరీక్షించేలా చేయడం సరికాదని జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ సభ్యులుగా ఉన్న సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయ పడింది. ఆరోగ్య కారణాలతో తాత్కాలిక బెయిల్ కోసం వచ్చిన పిటిషన్‌ను పంజాబ్, హరియాణా హైకోర్టు రెండు నెలలకు వాయిదా వేసిందని తెలియ దంతో ఈ వ్యాఖ్యలు చేసింది.

ఓ కేసులో నిందితురాలి రెండేళ్ల కుమార్తెకు అత్యవసర శస్త్రచికిత్స చేయాల్సి వచ్చిందని, దీనికి గాను తాత్కాలిక బెయిల్‌కు అభ్యర్థించగా ఏప్రిల్ 22కు విచారణను హైకోర్టు వాయిదా వేసిందని ఆమె తరఫు న్యాయవాది తెలిపారు. దీంతో నిందితురాలి పిటిషన్‌పై విచారణ తేదీని ముందుకు జరపాలని హైకోర్టుకు ధర్మాసనం సూచించింది.

## నేను ఆ మాజీ సీఎం మాదిరి కాదు

### ఉద్ధవ్ థాకరేకు ఫడ్నవిస్ చురకలు



ముంబై: శివసేన చీఫ్, మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరేపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ చురకలు వేశారు. తాను ఉద్ధవ్ థాకరేను కాదని, ప్రస్తుతం నడుస్తున్న ఏ ప్రాజెక్టులను కూడా తాము నిలిపివేసేది లేదని చెప్పారు.

గవర్నర్కు ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చకు ఫడ్నవిస్ అసెంబ్లీలో శుక్రవారంనాడు సమాధానమిస్తూ, తలపెట్టిన ప్రాజెక్టులను ఆపిన ఘనత మాజీ సీఎందేనని, తాను అలాంటి సీఎంను కాదని చెప్పారు. గత మహాయుతి ప్రభుత్వంలో షిండే సీఎంగా తీసుకున్న నిర్ణయాలు ఆయన ఒక్కరే తీసుకున్న నిర్ణయాలు కావని, ఆయన, తాను, అజిత్ పవార్ సమష్టిగా తీసుకున్న నిర్ణయాలని చెప్పారు.

మహాయుతి ప్రభుత్వంలో బీజేపీ, శివసేన, ఎన్ సీపీలు సమన్వయంతో పనిచేస్తుంటాయని, విధాన నిర్ణయాలు తీసుకునేటప్పుడు కూటమి నేతలు సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటారని ఫడ్నవిస్ తెలిపారు. ప్రాజెక్టులను ఆపేస్తున్నారంటూ వస్తున్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చుతూ, కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా స్కీమ్ లేదని ఒక డివిజనల్ కమిషనర్ చెబితే ఆ నింద తనపై వేయడం సరికాదన్నారు.

గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మహాయుతి కూటమికి అధికారం ఇచ్చారని, వారి అంచనాలు, ఆకాంక్షలకు అనుగుణంగానే తాము పనిచేస్తామని ఫడ్నవిస్ స్పష్టం చేశారు.

తమ ప్రభుత్వం 100 రోజుల కార్యాచరణ ప్లాన్‌తో ముందుకెళ్తోందని, మంత్రాలయకు తాలూకా స్థాయి ఆఫీసుల ఏర్పాటు, ఆఫీసు రికార్డులను మెరుగుపరచడం, పీపుల్స్ ఫ్రెండ్లీ పాలన అందించడంపై ప్రధానంగా దృష్టిసారిస్తున్నామని చెప్పారు.

100 రోజుల్లో ప్రతి శాఖ పనితీరును క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అంచనా వేస్తుందని, చక్కటి ప్రతిభ కనబరచిన వారికి మే 1న సన్మానం చేస్తామని చెప్పారు. కొత్త వర్క్ కల్చర్ను ప్రవేశపెట్టాలని తాము కోరుకుంటున్నట్టు తెలిపారు.

**ముంబై మెట్రో-3**

దేశంలోనే అతిపెద్ద అండర్ గ్రౌండ్ మెట్రో లైన్‌గా తీర్చిదిద్దుతున్న ముంబై మెట్రో-3 ఈ ఏడాది జూన్ నుంచి పూర్తిస్థాయిలో నడుస్తుందని, 2027 నాటికి అన్ని మెట్రో కారిడార్లు ఓపెన్ అవుతాయని సీఎం తెలిపారు.

**గుజరాత్ కంటే 3 రెట్లు పెట్టుబడులు**

గుజరాత్లో పెట్టుబడుల ప్రవాహం అంటూ విపక్షాలు విమర్శలు చేస్తుండటాన్ని సీఎం తిప్పికొట్టారు. పొరుగు రాష్ట్రం కంటే మూడు రెట్లు అధికంగా పెట్టుబడులను మహారాష్ట్ర ఆకర్షించినట్టు చెప్పారు. గుజరాత్ను ప్రశంసించడం ఆపాలన్నారు.

ప్రతిపాదిత 802 కిలోమీటర్ల నాగపూర్-గోవా శక్తిపీఠ్ ఎక్స్ ప్రెస్ ప్రధానంగా మరాఠ్వాడాతో సహా 12 జిల్లాల మీదుగా వెళ్తుందని, ఇది కేవలం రోడ్డు కాదని, అభివృద్ధికి కీలక ఊతమని చెప్పారు. కొంకణ్, సౌత్ మహారాష్ట్ర,సెంట్రల్ ఇండియా మధ్య కనెక్టివిటీని పెంచుతూ మరాఠ్వాడా ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేస్తుందని తెలిపారు.

ప్రతిపాదిత హైవేకు వార్ధా, యవత్మాల్, హింగోలి, నాందేడ్, పర్భని, బీడ్, లాతూర్, ధారాశివ్, షోలాపూరప్, సాంగ్లి, కొల్హాపూర్, సింధుదుర్గ్‌ను కలుపుతుందని చెప్పారు. కొల్హాపూర్‌లో ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ, జిల్లాలోని ఐదు తాలూకాలకు చెందిన 200 మంది రైతులు గురువారంనాడు జరిపిన సమావేశంలో తమ మద్దతు ప్రకటించారని వివరించారు.

## కేంద్రంపై స్టాలిన్ 'డీలిమిటేషన్' వార్.. ఏడు రాష్ట్రాల సీఎంలకు లేఖ




ఢిల్లీ: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (Delimitation) అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ (MK Stalin) కేంద్రంపై పోరాడుతున్నారు. ఈ విషయంపై తాజాగా ఏడు రాష్ట్రాల సీఎంలకు లేఖ రాశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్ కసరత్తుకు వ్యతిరేకంగా 'జాయింట్ యాక్షన్ కమిటీ' ఏర్పాటు చేద్దామని పిలుపునిచ్చారు. ఇటీవల తమిళనాడులో స్టాలిన్ నేతృత్వంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో జరిగిన తీర్మానం ఆధారంగా ఈ లేఖలు రాశారు.

కేరళ, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, పశ్చిమ్ బెంగాల్, ఒడిశాకు వీటిని పంపారు. సమష్టి కార్యాచరణ కోసం మార్చి 22న చెన్నైలో సమావేశానికి హాజరుకావాలని కోరారు.

అలాగే ఈ రాష్ట్రాలకు చెందిన సీనియర్ నేతలు, అధికార, ప్రతిపక్ష నాయకులను ఆయన ఆహ్వానించారు. "డీలిమిటేషన్ అనేది సమాఖ్యవాదంపై చేస్తోన్న దాడి. ఇది పార్లమెంట్‌లో మన హక్కులకు కోత పెట్టి, జనాభాను నియంత్రించిన రాష్ట్రాలను శిక్షించడమే అవుతుంది. ఈ అన్యాయాన్ని మేం సహించబోం" అని స్టాలిన్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు.

**ఏమిటీ డీలిమిటేషన్ వివాదం..?**

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన 2026లో జరగనుంది. ఇందుకు అనుసరించే విధివిధానాల వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందన్న ఆందోళన రేగుతోంది. జనాభా తక్కువగా ఉండటంతో లోక్‌సభలో వాటి ప్రాతినిధ్యానికి కోత పడుతుందన్న భయాలున్నాయి. కుటుంబ నియంత్రణ పాటించడంలో దక్షిణాది రాష్ట్రాలు సాధించిన విజయమే వాటి పాలిట శాపం కానుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జనాభా నియంత్రణకు ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో అధిక జనాభా కలిగిన ఉత్తర్‌ప్రదేశ్, బిహార్‌లు లోక్‌సభలో తమ సీట్ల సంఖ్యను ఇప్పటికన్నా పెంచుకోనున్నాయి.

ఫలితంగా కేంద్రం నుంచి తమకు రావాల్సిన నిధుల కోసం డిమాండ్ చేసే సత్తా దక్షిణాది రాష్ట్రాలకు తగ్గిపోతుందనే ప్రచారం జరుగుతోంది. పర్యవసానంగా ఉత్తర-దక్షిణ విభేదాలు, ప్రాంతీయ ఉద్రిక్తతలు పెచ్చరిల్లే ప్రమాదముంది. తాము నిర్లక్ష్యానికి గురవుతున్నామనే భావన దక్షిణ భారత రాష్ట్రాల్లో వ్యాపిస్తోంది.

అందుకే జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనను తమిళనాడు పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

ప్రస్తుతం స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ఈ అంశంలో కేంద్రంతో పోరాడుతోంది. పార్లమెంటు సభ్యుల సంఖ్యను పెంచే పక్షంలో 1971 జనాభా లెక్కల ఆధారంగా ఇరు సభల్లో రాష్ట్రాల మధ్య ప్రస్తుతమున్న నిష్పత్తి మేరకు నియోజకవర్గాల సంఖ్యను పెంచడానికి అవసరమైన రాజ్యాంగ సవరణలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

## ఎప్పటికీ గెలవని యుద్ధం మొదలుపెట్టారు.. కేంద్రంపై స్టాలిన్ విమర్శలు

### కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై విరుచుకుపడ్డ తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్



తమిళనాడు: జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు – కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ విధానంతో హిందీని తమపై రుద్దుతున్నారంటూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ (MK Stalin) మరో పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ (Dharmendra Pradhan)పై ఆయన విమర్శలు చేశారు. 'కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఎప్పటికీ గెలవని యుద్ధం మొదలుపెట్టారు. "చెట్టు ప్రశాంతంగా ఉండాలని అనుకున్నా.. గాలి ఊరుకోదు.."

అలాగే.. మమ్మల్ని రెచ్చగొట్టిన ఆయనకు వరుసగా లేఖాస్త్రాలు సంధిస్తున్నాం. ఎన్ఈపీని తిరస్కరిస్తున్న తమిళనాడు విద్యావిధానంలో ఇప్పటికే అనేక లక్ష్యాలను సాధించింది. ఎల్‌కేజీ విద్యార్థి పీహెచ్‌డీ హోల్డర్‌కి ఉపన్యాసం ఇచ్చినట్లు ఉంది. మేం ఢిల్లీ ఆదేశాలను తీసుకోం. త్రిభాషా విధానంపై భాజపా సర్కారు చేస్తున్న సంతకాల ప్రచారం హాస్యాస్పదంగా ఉంది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ అంశాన్నే ప్రధాన అజెండాగా చేసుకొని బరిలో దిగాలని సవాల్ విసురుతున్నా. పథకాల దగ్గర నుంచి కేంద్ర ప్రభుత్వ సంస్థలకు ఇచ్చే అవార్డుల వరకు అన్నింటికీ హిందీ పేర్లను పెట్టారు. దేశంలో అధికంగా ఉన్న హిందీయేతర ప్రజలను ఇది ఉక్కిరిబిక్కిరి చేస్తుంది' అని స్టాలిన్ పేర్కొన్నారు.

**'పునర్విభజన'తో ఉత్తర, దక్షిణాలకు నష్టం... ఇంజినీరింగ్, వైద్య విద్యను తమిళంలో ప్రారంభించండి..**

త్రిభాషా విధానాన్ని స్టాలిన్ వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో.. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా (Amit Shah) స్పందించారు. చెన్నైకి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాణిపేటలోని ఆర్టీసీ తక్కోలం వద్ద సీఐఎస్ఎఫ్ 56వ రైజింగ్ డేను నిర్వహించారు. ఇందులో అమిత్‌షా పాల్గొని మాట్లాడుతూ... ప్రధాని నేతృత్వంలోని కేంద్రం మాతృభాషా విధానంలోనూ పరీక్షలు రాసేందుకు అనుమతిని ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో ఇంజినీరింగ్, వైద్య విద్యను తమిళంలో ప్రారంభించాలని ఈసందర్భంగా స్టాలిన్‌ను కోరారు. జాతీయ విద్యావిధానం(ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రంలో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీషు, ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్రం పేర్కొంది.

అయితే తాము ద్విభాషా సూత్రానికే కట్టుబడి ఉంటామని, హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డీఎంకే ప్రభుత్వం స్పష్టంచేస్తోంది. దీనిని వ్యతిరేకిస్తూ స్టాలిన్ పోస్టులు పెడుతూ కేంద్రంపై విమర్శలు చేస్తున్నారు.

# వైజయంతిమాల క్షేమం

### వదంతులు నిజం కాదని ఆమె కుమారుడు ప్రకటన



చెన్నై: సీనియర్ నటి, ప్రముఖ నృత్య కళాకారిణి వైజయంతి మాల ఇక లేరంటూ వస్తున్న వార్తలను ఆమె కుమారుడు సుచీంద్ర బాలి తోసిపుచ్చారు. వైజయంతిమాల పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని సామాజిక మాధ్యమాల్లో ఆయన పోస్ట్ చేశారు. వదంతులను నమ్మరాదని కోరారు. తొంభై ఒక్క ఏళ్ల వైజయంతిమాల కన్నుమూశారంటూ శుక్రవారం అనధికార వార్తలు వెలువడ్డాయి. దీంతో సుచీంద్ర బాల వెంటనే ఫేస్బుక్, వాట్సాప్ మాధ్యమాల్లో వివరణ ఇచ్చారు. తన తల్లి పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని, తక్కిన వార్తలన్నీ నిరాధారమని అన్నారు. నిజానిజాలు నిర్ధారించుకున్న తర్వాతే ఎవరైనా సమాచారాన్ని షేర్ చేయాలని సూచించారు.

**జనవరిలో చెన్నైలో ప్రదర్శన ఇచ్చిన నటి**

వైజయంతీమాల ఈ ఏడాది జనవరిలో చెన్నైలో భరతనాట్య కళాప్రదర్శన ఇచ్చారు. ప్రముఖ మ్యుజిషియన్ గిరిజాశంకర్ ఈ ప్రదర్శనకు వోకల్ (vocal) సహకారం అందించారు. పద్మవిభూషణ్ డాక్టర్ వైజయంతి బాలి అమ్మతో వేదిక పంచుకోవడంతో ఒక గౌరవంగా భావిస్తున్నానని, ఆమె ప్రతిభ అనితరసాధ్యమని, భవిష్యత్ తరాల వారికి స్ఫూర్తిదాయకమని గిరిజాశంకర్ అన్నారు. ఈ ప్రదర్శన తమకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని చెప్పారు.

**తొలి లేడీ సూపర్‌స్టార్**

ఇండియన్ సినిమా తొలి లేడీ సూపర్ స్టార్ గా వైజయంతీమాలకు ప్రత్యేక స్థానం ఉంది. 16 ఏళ్ల వయస్సులో 'వాళికై' అనే తమిళ సినిమాతో నటిగా ఆమె రంగప్రవేశం చేశారు. ఆ తర్వాత సంవత్సరం 'జీవితం' అనే తెలుగు చిత్రంలో నటించారు.

1954లో వచ్చి రొమాంటిక్ ఫిల్మ్ 'నాగిన్' ఆమె కెరీర్ను మలుపు తిప్పింది. 1955లో విడుదలైన "దేవదాసు" చిత్రంలో చంద్రముఖిగా ఆమ నటించారు. 'సంగమ్', 'జ్యూవెల్ థీఫ్', 'ఆమ్రపాలి', 'గన్వార్' వంటి పలు చిత్రాలు సూపర్‌హిట్ అయ్యాయి. 2024లో భారతప్రభుత్వం 'పద్మవిభూషణ్'తో ఆమెను గౌరవించింది. 1984లో తమిళనాడు సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఆమె పోటీ చేశారు.



# మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు : ఎంపీ డీకే అరుణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: స్త్రీ లేనిదే జననం లేదు, స్త్రీ లేనిదే గమనం లేదు.. స్త్రీ లేనిదే అసలు మానవ మనుగడే లేదని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు పార్లమెంట్ సభ్యురాలు డి కె అరుణ అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.మహిళ హ్యాపీగా ఉంటేనే స్త్రీ ని గౌరవించని వారికి భవిష్యత్ ఉండదని, స్త్రీ లేనిదే జననం లేదు, స్త్రీ లేనిదే గమనం లేదు.. స్త్రీ లేనిదే అసలు మానవ మనుగడే లేదని అన్నారు. స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలు నడయాడుతారు, అభివృద్ధికి భీజం పడుతుంది అని అన్నారు. ఏక్కడైతే స్త్రీ సంతోషంగా ఉంటే ఆ కుటుంబం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు ఎందులోనూ తీసిపోరు, అన్నిరంగాల్లోను మేమేం తక్కువ కాదనీ నిరూపిస్తున్నారు. భువి నుంచి దివి వరకు అన్ని రంగాల్లోనూ మహిళల ప్రావీణ్యం ఉన్నదన్నారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలే కోరుకుంటున్నారని, అందుకే ఎమ్మెల్యే ఎన్నికల్లో 8 స్థానాలు, ఎంపి ఎన్నికల్లో 8 స్థానాలు గెలిపించారన్నారు. ఈ నెలలో వచ్చిన ఫలితాలలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో 2 స్థానాలు గెలుచుకుని సత్తా చూపమన్నారు. అంటే తెలంగాణ డబుల్ ఇంజిన్ సర్కారు కావాలని కోరుకుంటున్నారు. ఈ ఇలాంటి పరిస్థితులను మనం సద్వినియోగం చేసుకోవాలి తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉన్నదన్నారు.

తెలంగాణలోని ప్రతి గృహిణి బిజెపి వైపు చూస్తున్నారు.అలాంటి వారినందరినీ మనమంతా ఏకం చేయాలని అన్నారు.

మహిళా శక్తి గుర్తించారు కాబట్టే ప్రధాని మోడీ దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపతి ముర్మ ని, నిర్మల సీతారామన్ నీ ఆర్థిక శాఖ మంత్రిగా చేశారనీ, దేశంలోనే తొలిసారిగా చట్ట సభల్లో 33% రిజర్వేషన్లు కల్పించారన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ఎన్నో పథకాల ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారనీ, మహిళా దినోత్సవం రోజున ఆర్గాన్స్ డోనేషన్స్ కోసం నిర్ణయం తీసుకోవడం ఆపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నప్పుడే 33% సార్థకత ఉంటుందని, సంతోషకరం అని అన్నారు. ఆర్గాన్స్ డోనేట్ చేసేందుకు శిల్పరెడ్డి తీసుకున్న నిర్ణయం స్ఫూర్తిదాయకం అని అన్నారు.

# టాటా రెన్యువబుల్ ఎనర్జీతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం

- ఈ ఒప్పందం ద్వారా పునరుత్పాదక ఇంధన రంగంలో రూ.49వేల కోట్ల పెట్టుబడులు
- రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో వచ్చే అయిదేళ్లలో 10లక్షలకోట్ల పెట్టుబడులు లక్ష్యం
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ ఒప్పందం



అమరావతి: భారతదేశ పునరుత్పాదక ఇంధన రంగంలో పేరెన్నికగన్న టాటా పవర్ అనుబంధ సంస్థ టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ () రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభివృద్ధికి సహకారం, కొత్త అవకాశాలను అన్వేషణకు ఏపి ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో టాటా రెన్యువబుల్ ఎనర్జీ, ఏపి ప్రభుత్వ ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. ఇది రాష్ట్ర పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో కీలకమైన అడుగు. ఈ ఒప్పందం ప్రకారం టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ (), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా 7 గిగావాట్ల (7వేల మెగావాట్లు) పునరుత్పాదక ఇంధన () అభివృద్ధి అవకాశాలను అన్వేషిస్తాయి. సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులు రాష్ట్రానికి రానున్నాయి. ఈ ఒప్పందం ద్వారా సుమారు 49వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు వస్తాయి. దీంతో రాష్ట్రంలో అతిపెద్ద పునరుత్పాదక ఇంధన పెట్టుబడుల్లో టాటా రెన్యువబుల్ ఎనర్జీ అగ్రస్థానంలో నిలవనుంది. ఈ ఒప్పందం ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు దోహదపడటమే కాకుండా ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహాన్ని అందిస్తుంది. యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందిస్తూ వారి జీవనోపాధికి మద్దతు ఇస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా టాటా రెన్యువబుల్ కు ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తుంది.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను చేరుకునేందుకు ట్రాన్స్‌ఫర్మేషన్ ను వేగవంతం చేయాలన్న సిఎం చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో ఇదొక ఒక మైలురాయిగా నిలుస్తుంది. రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో 10లక్షల కోట్ల పెట్టుబడులు, 160 గిగావాట్ల పునరుత్పాదక శక్తి సామర్థ్యంతో రెన్యూవబుల్ ప్రాజెక్టులు ఏర్పాటు కావాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ లో రెన్యువబుల్ ఎనర్జీ రంగాన్ని ముందుకు తీసుకెళ్లడంలో టాటా రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ భాగస్వామ్యం కావడాన్ని స్వాగతిస్తున్నాం. టాటా గ్రూప్, ఏపి ప్రభుత్వం నడుమ దీర్ఘకాలిక సంబంధాన్ని ఈ ఒప్పందం బలోపేతం చేస్తుంది. పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రానికి దీర్ఘకాలిక ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాలను ఎంఓయు దోహదపడుతుంది. క్లీన్ ఎనర్జీ విస్తరణను వేగవంతం చేయాలన్నదే మా లక్ష్యం. రాష్ట్రంలో రానున్న అయిదేళ్లలో క్లీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 7.5 లక్షల ఉద్యోగాలు లభిస్తాయి. స్థలం గుర్తింపు, మౌలిక సదుపాయాల కల్పనలో టాటా రెన్యువబుల్ సంస్థకు పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ మద్దతునిస్తుంది. ఈ ఒప్పందం ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. భారతదేశం క్లీన్ ఎనర్జీ మిషన్కు మద్దతు ఇవ్వడంలో టాటా రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని మంత్రి లోకేష్ చెప్పారు. టాటా రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ సిఇఓ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ దీపేష్ నందా మాట్లాడుతూ పునరుత్పాదక ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావడం మాకు సంతోషంగా ఉంది. ఏపి ప్రభుత్వ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో మా నైపుణ్యం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించేందుకు ఈ ఒప్పందం మద్దతునిస్తుంది. 7గిగావాట్ల వరకు స్వచ్ఛ ఇంధన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం వల్ల పునరుత్పాదక ఇంధన కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ స్థానం మరింత బలోపేతమవుతుంది. భారతదేశ పునరుత్పాదక ఇంధనరంగంలో స్థిరమైన లక్ష్యాలకు దోహదపడుతుంది. రాష్ట్ర సామాజిక-ఆర్థిక వృద్ధికి, బలమైన ఆర్థిక వ్యవస్థకు సహాయకారిగా నిలుస్తుందని దీపేష్ నందా చెప్పారు. ఈ కార్యక్రమంలో టాటా రెన్యువబుల్ ఎనర్జీ సిఎఫ్ఓ అమిత్ మిమానీ, గ్రూప్ హెడ్ (ప్లానింగ్ రెన్యువబుల్స్) తాహేర్ లోకానంద్ వాలా, లీడ్ (స్ట్రాటజీ) గరిమా చౌదరి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, చీఫ్ సెక్రటరీ విజయానంద్,్రా ఎండి కమలాకర్ బాబు, జనరల్ మేనేజర్ (విండ్ సోలార్) కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం కాలంలో

# క్రీడారంగానికి గ్రహణం పట్టింది



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : క్రీడలకు కూటమి ప్రభుత్వం పెద్దపేట వెయ్యడం మంచి పరిణామమని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. క్రీడలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఒక ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్,క్రీడ మంత్రి నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ క్రీడలలో గుజరాత్ హర్యానా పంజాబ్ రాష్ట్రాల్లో అత్యధిక పథకాలు సాధిస్తున్నాయని, ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ గా ఉండడానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. అయితే క్రీడారంగంలోని 2019 నుంచి 2023 వరకు ఉన్న ప్రభుత్వం పూర్తిగా రాజకీయమయం చేసేసింది అన్నారు. దీంతో నిజమైన అసోసియేషన్లు రాజకీయ నాయకులు చేతుల్లోకి వెళ్లిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పాలసీ అద్భుతంగా ఉందన్నారు. అయితే దీనిని సమర్థవంతంగా సమన్వయం చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అసలు క్రీడా అసోసియేషన్లు పూర్తిగా క్రీడాకారులతో ఉందా లేదా అందులో రాజకీయ నాయకులా ప్రమేయం ఉందా అని సంబంధం చేసుకోవాలని సూచించారు. బ్యాడ్మింటన్, కబడ్డీ అసోసియేషన్ ఇప్పటికీ గత ప్రభుత్వ మద్దతుగా పనిచేస్తుందని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో ఒక ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని అన్నారు. తద్వారా మరింత మంది క్రీడాకారులను తయారు చేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. మరోసారి ప్రభుత్వం ఈ క్రీడా సంఘాలపై ప్రత్యేక దృష్టి సారించాలని గౌరవ స్పీకర్ కోరుతున్నాం అన్నారు.

# అంగన్వాడీలకు ఏపీ ప్రభుత్వం నజరానా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారి రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలకు పెంచుతూ జీవో జారీ చేసింది. అలాగే రిటైర్మెంట్ తరువాత గ్రాట్యుటీని కూడా పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈరోజు జీఓ నెంబర్ 8ని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి జారీ చేశారు. ఈ జివో ప్రకారం అంగన్వాడీ హెల్పర్లకు 1 లక్ష రూపాయలు, వర్కర్లకు 40 వేల గ్రాట్యుటీ చెల్లించాలని నిర్ణయించింది. సర్కార్ తాజా నిర్ణయంతో రాష్ట్రంలో 1 లక్ష 20 వేల మందికి లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వం నిర్ణయంతో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన

### గ్రామాల్లో ఉండే సీహెచ్ఓలకు రూ. 15 వేలు ప్రోత్సాహకం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు సక్రమంగా విధులు నిర్వహించేలా నిరంతరం సమీక్ష చేస్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. బీఎస్సీ నర్సింగ్ చేసిన వారినే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా నియమించామని తెలిపారు. విలేజ్ హెల్త్ క్లినిక్, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లపై శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సమాధానం ఇచ్చారు. 2017లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని గుర్తుచేశారు. ఏపీలో 10,032 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల నిర్మాణాన్ని చేపట్టారని అన్నారు. 3,015 కేంద్రాల నిర్మాణం పూర్తయ్యిందని.. కొన్ని పురోగతిలో ఉన్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. సీహెచ్ఓ ఉద్యోగాలు ప్రస్తుతం 234 ఖాళీలు ఉన్నాయన్నారు. సీహెచ్ఓలకు రూ.25 వేలు వేతనంతో కాంట్రాక్టు విధానంలో తీసుకున్నామని చెప్పారు. గ్రామాల్లో ఉండే సీహెచ్ఓలకు రూ. 15 వేలు ప్రోత్సాహకం ఇచ్చే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. సీహెచ్ఓలకు రూ.25 వేలు వేతనంతో కాంట్రాక్టు విధానంలో తీసుకున్నామని చెప్పారు. గ్రామాల్లో ఉండే సీహెచ్ఓలకు రూ. 15 వేలు ప్రోత్సాహకం ఇచ్చే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# షర్మిల అత్యాశతోనే సమస్యలు: జగన్

### గతంలో ఉన్న ప్రేమ, ఆప్యాయత ఇప్పుడు షర్మిలపై లేవు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ముఖ్యమంత్రి జగన్ కీలక అంశాలను వెల్లడించారు. తన తల్లి, సోదరి షర్మిల తో ఆస్తుల వివాదం పైన అనేక విషయాలను బయట పెట్టారు. షర్మిల అత్యాశతోనే సమస్యలు వస్తున్నాయని వివరించారు. కోర్టు కేసుల దృష్ట్యా వాటాలు అమ్మ పేరిట ఉంచితే, గిఫ్ట్‌డీడ్‌లను అడ్డుపెట్టుకుని షర్మిల కాజేయాలని చూస్తోందని జగన్ ఆరోపించారు. షర్మిల పై ఒక సమయంలో ఉన్న ప్రేమ .. ఆప్యాయత ఇప్పుడు లేవని జగన్ చెప్పుకొచ్చారు. షర్మిల తీరే కారణం సరస్వతి పవర్ వాటాల బదలాయింపు వ్యవహారంలో జగన్ ఎన్సీఎల్టీలో పిటీషన్ దాఖలు చేసారు. ఇందులో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. వాటాల విషయంలో తల్లి విజయమ్మను ముందు ఉంచి షర్మిల వెనుక వ్యవహారం మొత్తం నడిపిస్తున్నారని చెప్పుకొచ్చారు. తల్లి విజయమ్మను ముందు పెట్టుకుని తన పంతం నెగ్గించుకోవడానికి చెల్లి షర్మిల అక్రమ చర్యలకు పాల్పడుతున్నా రని ఆరోపించారు. వాటాల వివాదంలో తల్లి విజయమ్మ ఆవేదనను అర్థం చేసుకోగలమని జగన్ పేర్కొన్నారు. తన తల్లి పైనా గౌరవం ఉందన్న జగన్, కానీ ఆమె వెనక ఉండి చెల్లి చేయిస్తున్న అక్రమాలను అడ్డుకోవడానికే పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు. అమ్మతో ప్రయత్నించా షర్మిల తన వ్యక్తిగత, రాజకీయ విభేదాలతో తల్లి, ఇతరులను అడ్డుపెట్టుకుని వాటాలు బదలా యించడం వల్ల తమకు నష్టం వాటిల్లిందని జగన్ వివరించారు. హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున చెల్లితో పరిస్థితులు చేయి దాటిపోకుండా తనతో పాటుగా, భారతీ అమ్మ ద్వారా ప్రయ త్నాలు చేసామని.. కానీ, అవి ఫలించలేదని చెప్పుకొచ్చారు. షర్మిల ఏ కంపెనీలోనూ పెట్టుబడి పెట్టలేదని, నిర్వహణలో భాగస్వామి కాలేదని వివరించారు. కంపెనీలపై నమోదైన కేసులనూ ఆమె ఎదుర్కోలేదన్న జగన్, అయినా తల్లిని బలిపశువును చేసి, మా వాటాలు లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కంపెనీ చట్టంలోని సెక్షన్-59 కింద రిజిస్టర్‌లో పేర్లను మార్చినపుడు, సరైన కారణముంటే జోక్యం చేసుకునే పరిధి ట్రిబ్యునల్‌కు ఉంటుందని పిటీషన్ లో స్పష్టం చేసారు.

# క్షత్రియులకు అండదండగా ఉంటాం


- ఏపీ క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ కనకరాజుసూరి
- విజయవాడలో డైరెక్టర్లతో కలిసి పదవీ ప్రమాణస్వీకారం చేసిన కనకరాజుసూరి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని క్షత్రియులకు అన్ని విధాలుగా అండదండగా ఉంటానని ఆంధ్రప్రదేశ్ క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగేశ్న సూర్యనారాయణరాజు(కనకరాజు సూరి) అన్నారు. విజయవాడలో శుక్రవారం డైరెక్టర్లతోపాటు ఆయన బాధ్యతలు స్వీకరించారు. కార్పొరేషన్ ఎండీ మహేశ్వరరెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కనకరాజుసూరి మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. క్షత్రియుడు అంటే త్యాగానికి, సేవాగుణానికి, ధర్మానికి ప్రతీక అన్నారు. అటువంటి క్షత్రియుల్లో పేద వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. కార్పొరేషన్ బాధ్యతలు చేపట్టిన తాము రాష్ట్రంలోని క్షత్రియులను అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు నడిపేలా పాటుపడతామన్నారు. క్షత్రియ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం నుంచి క్షత్రియ కార్పొరేషన్కు తగినన్ని నిదులు కేటాయించేలా చేసి వాటితో అనేక మంచి కార్యక్రమాలు చేపట్టేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తామని కనకరాజుసూరి ఉద్ఘాటించారు. క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పేరిచర్ల వెంకట శ్రీనివాస్రాజు(సుభాష్) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలోని క్షత్రియుల పురోగతికి తమ వంతు కృషి చేస్తామన్నారు. సమాజ క్షేమం నిత్యం సేవాభావంతో మెలిగే క్షత్రియులకు అండదండగా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. క్షత్రియులను అందర్నీ ఒకే తాటిపైకి తెచ్చి ప్రగతిబాటలో మరింత ముందుకు సాగేలా చేస్తామని సుభాష్ అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ వేగేశ్న కనకరాజుసూరితోపాటు డైరెక్టర్లుగా పేరిచర్ల సుభాష్(నరసాపురం లోక్సభ నియోజకవర్గం), అద్దేపల్లి ప్రతాప్రాజు(రాజంపేట), భూపతిరాజు శ్రీకృష్ణవర్మ(ఉండి), చేకూరి వెంకటరామరాజు(నిడదవోలు), జయప్రకాష్ నారాయణరాజు దంతులూరి(విజయవాడ సెంట్రల్), మంతెన సత్యనారాయణరాజు(రాజమండ్రి సిటీ), పొత్తూరి కృష్ణంరాజు(ఉంగుటూరు), రామకృష్ణంరాజు యండుకూరి(ఉంగుటూరు), రామచంద్రరాజు నంబూరి(చింతలపూడి), సత్యనారాయణరాజు దెందుకూరి(అమలాపురం), వెంకట సత్యనారాయణరాజు(గన్నవరం), యరకరాజు సత్యహరిహరరాజు(భీమవరం)లు పదవీ ప్రమాణస్వీకారం చేశారు.

# వాద్వానీ ఫౌండేషన్‌తో ఏపీ ప్రభుత్వం అవగాహన ఒప్పందం

- పాలనలో ఎఐ, సాంకేతికతను వేగవంతం చేయడమే లక్ష్యం
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఇరుపక్షాల నడుమ ఎంఓయు



అమరావతి: పరిపాలనలో ఎమర్జింగ్ టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో వేగం సాధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వాద్వానీ ఫౌండేషన్ నడుమ అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు చేశారు. రాష్ట్రంలో కృత్రిమ మేధ ఆధారిత సర్వీస్ డెలివరీ ట్రాన్స్‌ఫర్మేషన్, పాలసీ మేకింగ్, కెపాసిటీ బిల్డింగ్ ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), జనరేటివ్ ఎఐ, డ్రోన్లు, ఇతర అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలు వివిధ ప్రభుత్వ విభుల్లో సమర్థవంతంగా వినియోగానికి ఈ ఒప్పందం దోహదపడుతుంది. ఏపి ప్రభుత్వం తరపున ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, వాద్వానీ ఫౌండేషన్ తరపున వాద్వానీ సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (డబ్ల్యుజిడిటి) సిఇఓ ప్రకాశ్ కుమార్ లు ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పాలనా ఆవిష్కరణలకు ఒక బెంచ్ మార్కుగా మారనుంది, విధాన రూపకల్పన, డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడం కృత్రిమ మేధ, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల ద్వారా మెరుగైన పౌర సేవల పంపిణీకి తాజా ఒప్పందం మార్గం సుగమం చేస్తుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఎఐ వినియోగం ద్వారా పౌరసేవలు, పాలనా సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉందని తెలిపారు. ఎఐ ఆధారిత పాలసీ ఫ్రేమ్ వర్క్ ను నిర్మించడానికి, సర్వీస్ డెలివరీని మెరుగుపరచడానికి, అధునాతన డిజిటల్ నైపుణ్యాలతో కూడిన శ్రామిక శక్తిని నిర్మించడానికి వాద్వానీ ఫౌండేషన్ సహకరిస్తుందని లోకేష్ చెప్పారు. వాద్వానీ ఫౌండేషన్ డబ్ల్యుజిడిటి సిఇఓ శ్రీ ప్రకాశ్ కుమార్ మాట్లాడుతూ... పాలనా పరివర్తనలో ఒక మార్గదర్శక దశను ఎఐ వినియోగంతో రూపొందించడమే ఈ ఒప్పందం లక్ష్యం. ప్రభుత్వ ఉద్యోగులను నైపుణ్యవంతం చేసి, తద్వారా పౌరసేవలను మెరుగుపర్చేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించడంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచేందుకు మా వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఎంవోయూ ముఖ్యాంశాలు 1. డ్రైవింగ్ సర్వీస్ డెలివరీ ట్రాన్స్‌ఫర్మేషన్ - పాలనా ఫలితాలను మెరుగుపరచడానికి, సేవా సామర్థ్యాన్ని పెంచడం, డిజిటల్ అంతరాన్ని భర్తీచేయడానికి ఇప్పటికే ఉన్న అప్లికేషన్ లలో ని ఇంటిగ్రేట్ చేయడం. 2. పాలసీల రూపకల్పనలో ఎమర్జింగ్ టెక్నాలజీస్ వినియోగం - డేటా విశ్లేషణ ద్వారా ఉత్పన్నమయ్యే లోతైన అంతర్దృష్టి విధాన నిర్ణయాలను మెరుగుపర్చి తద్వారా పాలనలో సులభతర విధానాలను అమలుచేయడం.



మంగళగిరి: రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్ వారి సతీమణి శ్రీమతి సీమా గుప్తా గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాశస్త్యాన్ని వక్తలు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. మహిళలు అన్నిరంగాల్లో దూసుకుపోతున్నారని, మహిళా సాధికారతతోనే సమాజం అభ్యున్నతి సాధించి, ప్రగతిపథంలో పయనిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు గౌరవ ముఖ్య అతిథి చేతులు మీదుగా బహుమతి ప్రధానం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ ఐజిపి శ్రీమతి రాజకుమారి ఐపీఎస్, డిఐజి కమ్యూనికేషన్స్ శ్రీమతి లక్ష్మి ఐపిఎస్, డిసిపి శ్రీమతి సరిత మరియు డీజీపీ కార్యాలయంలోని ఉన్నతాధికారులు, డీజీపీ రాష్ట్ర కార్యాలయంలో పనిచేస్తున్న మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డీజీపీ రాష్ట్ర కార్యాలయంలో

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

# బొగ్గు రంగంలో పరిశోధనలు


### ఐఐటీ హైదరాబాద్ తో ఒప్పందం కుదుర్చుకున్న బొగ్గు, గనుల శాఖ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో ఎంఓయూ.ఐఐటీ హైదరాబాద్లో రూ.98 కోట్లతో సెంటర్ ఆఫ్ క్లీన్ కోల్ ఎనర్జీ అండ్ నెట్ జీరో పేరుతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కోలిండియా, ఐఐటి (హైదరాబాద్) మధ్య ఒప్పందం కుదుర్చుకున్నారు. బొగ్గు రంగంలో సంస్కరణలు తీసుకొచ్చి పరిశోధనలకు పెద్దపీట వేసేందుకు, సీఎం పిడిఐ (సెంట్రల్ మైన్ ప్లానింగ్ అండ్ డిజైన్ ఇనిస్టిట్యూట్ లిమిటెడ్) కింద స్వతంత్ర ఆర్ అండ్ డి వ్యవస్థను ఏర్పాటు చేయాలనేది కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆలోచన అని అన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో బొగ్గు ప్రాధాన్యత పెరుగుతూ వస్తోందన్నారు. అన్ని రంగాల్లో, భారత దేశ అభివృద్ధిలో బొగ్గు కీలక పాత్ర పోషిస్తోంది. 72 శాతం విద్యుత్ మన దేశంలో బొగ్గు ద్వారానే ఉత్పత్తి చేసుకుంటున్నాం అని అన్నారు. స్టీలు, సిమెంట్, అల్యూమినియం, పేపర్, టెక్స్ టైల్, హెవీ ఇండస్ట్రీ రంగాల్లో బొగ్గు కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బొగ్గు ఉత్పత్తిలో భారత దేశం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉంది. బొగ్గు వినియోగంలో ప్రపంచంలోనే తొలి స్థానంలో ఉందని, బొగ్గు నిల్వల విషయానికొస్తే 5వ స్థానంలో ఉంది. కోలిండియా ప్రపంచంలోనే నంబర్ వన్ కంపెనీ. బొగ్గు ఉత్పత్తి ద్వారా అనేక రాష్ట్రాల్లో రెవెన్యూ అందజేస్తున్నాం. రైల్వే శాఖలో బొగ్గు రవాణా ద్వారా 50 శాతం ఆదాయం సమకూరుతోంది. క్లీన్ కోల్ ఎనర్జీ, నెట్ జీరో కర్బన ఉద్గారాలు లక్ష్యంగా సరికొత్త సాంకేతికత అభివృద్ధి చేసేందుకు సెంట్రల్ మైన్ ప్లానింగ్ డిజైన్ ఇన్ స్టిట్యూట్ ద్వారా పరిశోధన పెంచాలని నిర్ణయం తీసుకున్నాం అని స్పష్టం చేశారు.ఇందులో భాగంగా నేషనల్ సెంటర్ ఫర్ కోల్ అండ్ ఎనర్జీ రీసెర్చ్ ను ఏర్పాటు చేశాం అని అన్నారు. దేశంలోని ఐఐటీలతో కలిసి ఈ సెంటర్ పనిచేస్తుందని. ఇందులో భాగంగా క్లీన్ కోల్ ఎనర్జీ, నెట్ జీరో పేరుతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీని ఐఐటీ హైదరాబాద్ స్థాపించిందన్నారు. క్లీన్ కోల్ టెక్నాలజీ, బొగ్గు వినియోగంలో ఆధునిక సాంకేతిక అభివృద్ధి చేసే విషయంలో ఐఐటీ హైదరాబాద్ తో ఎంఓయూ చేసుకున్నాం.నెట్ జీరో లక్ష్యాలను చేరుకునేందుకు కటింగ్ ఎడ్జ్ సాంకేతికతలను అభివృద్ధి చేయడం, సుస్థిరంగా బొగ్గును ఎలా వినియోగించుకోవాలనే దానిపై ఐఐటీ పనిచేస్తుంది. భారత దేశంతో పాటు ప్రపంచ దేశాలకు క్రిటికల్ మినరల్స్ అవసరం ఉందన్నారు. క్రిటికల్ మినరల్స్ ను గుర్తించేందుకు ఐఐటీ హైదరాబాద్ కూడా సాంకేతిక సాయం అందజేస్తుంది. కోలిండియా ఉద్యోగులకు కూడా సమీప భవిష్యత్తులో ఐఐటీ హైదరాబాద్‌లో శిక్షణ అందించాలని చూస్తున్నాం అని స్పష్టం చేశారు.

# బీసీలకు స్థానిక సంస్థల విద్య ఉద్యోగ రిజర్వేషన్ల పెంపు పట్ల హర్షం

- అమలు జరిగే వరకూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వ భూములు విక్రయించరాదు
- ప్రభుత్వ హాస్టళ్ళు - గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో బీసీల విద్యా, ఉద్యోగ స్థానిక సంస్థల రిజర్వేషన్లను 42 శాతంకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. రాష్ట్రంలో మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా రిజర్వేషన్లు పెంచుతున్న రిజర్వేషన్లను అమలు జరిగే వరకూ కట్టుదిడ్డమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పెంపుదల వరకు ఓకే, ఇక జనాభా లెక్కల విషయంలో ప్రభుత్వం ఇంతవరకు అక్రమాలకు సరిదిద్దాడానికి సరైన స్టాండ్ తీసుకోలేదు. పకడ్బందీ చర్యలు తీసుకోలేదు.

లోప భూయిష్టమైన విధానాలు అవలంభించిన దీని మూలంగా పూర్తి స్థాయి గుణాంకాలు లేవన్నారు. మొత్తం ప్రభుత్వం యంత్రంగాన్ని వినియోగించుకోలేదు. టీచర్లు పంచాయితీ రాజ్ ఉద్యమాలను నియమించలేదు. కేవలం నామాత్రంగా ఔట్సోర్సింగ్ వాళ్లను వినియోగించారు. వీరు శ్రద్ధ తీసుకోలేదన్నారు. రాష్ట్రంలో మొత్తం జనాభా 4 కోట్లకు 10 లక్షల వరకు యున్నట్లు వివిధ ప్రభుత్వ నివేదిక ద్వారా తెలుస్తుంది. ఓటర్ లిస్టు, ప్రకారం పాఠశాల, జూనియర్ కాలేజీ విద్యార్థుల జాబితా ప్రకారం 4 కోట్ల 10 లక్షల ఉన్నారు. ఆధార్ నెంబర్ జాబితా ప్రకారం 4 కోట్ల 10 లక్షలు తేలింది. జనాభా గ్రోత్ రేటు ప్రకారం 4 కోట్లకు పైగా యుంది. కానీ మొన్న సర్వేలో 3 కోట్ల 55 లక్షల మంది తేలింది. ఏ లెక్క చూసిన 4 కోట్లపై రాష్ట్ర జనాభా ఉన్నది. ఇది సరికాదు. రీ సర్వేలో కేవలం 15 లక్షల మంది కలిశారు. రీసర్వే విదానం తప్పు. ఇంకా 30 లక్షల మందికి రాలేదు. సర్వేలో పొరపాటు జంగకుండా పగడ్బందిగా జరపాలని కోరాము. కానీ చేయలేదు. గతంలో కులగణనలో మిగిలిపోయిన వారు ఈనెల 16 నుంచి 28 వరకు ఆన్ లైన్ టోల్ ఫ్రీ తో నమోదు చేసుకోవాలని కోరారు. చేశారు కానీ 15 లక్షల మంది మాత్రమే రెస్పాన్స్ అయ్యారు. దీని వలన లక్ష్యం నెరవేరదు. రి సర్వే శాస్త్రీయంగా నిర్వహించాలి. కానీ చేయాలి. మొత్తం ప్రభుత్వ యంత్రాంగం, ప్రభుత్వ ఉద్యోగాలను ఉపయోగించుకోలేదు.

ప్రభుత్వం గచ్చిబౌలి - ఇతర స్థలలో భూములు వేలం వేసి అమ్మలని చేస్తుంది. దీనిని గట్టిగా వ్యతిరేకిస్తున్నాం. ఇట్టి స్థలాలు -హాస్టళ్ళు గురుకులాలు భవనాలు కట్టడానికి వినియోగించాలని కోరారు. మన రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 295 హాస్టళ్ళు నిర్వహిస్తున్నారు. కానీ ఒక హాస్టల్ కి కూడా స్వంత భవనం లేదు. హాస్టళ్ళు ప్రారంభించి 27 సంవత్సరాలు అవుతున్న ఒక దానికి కూడా స్వంత భవనాలు లేకపోవడం అన్యాయం. అలాగే 320 బి.సి. గురుకులాలకు స్వంత భవనాలు లేవు. అన్నీ ప్రభుత్వ ఆఫీసులకు స్వంత భవనాలు యున్నవి. అన్నీ పాఠశాలలకు స్వంత భవనాలుయున్నవి అని అన్నారు. కానీ కేవలం ప్రభుత్వ బి.సి హాస్టళ్ళకు, గురుకులాలకు ఒక్క స్వంత భవనం లేకపోవడంతో ఆద్యాయం కాదా! చివరకు వందల కోట్ల రూ. పెప్టై ఓవర్స్, స్కై ఓవర్స్ అండర్ వెస్ నిర్మిస్తున్నారు.

ఉన్నత చదువులు చదువుకొనే, బి.సి విద్యార్థులకు అన్నీ వసతులతో స్వంత భవనాలు నిర్మించాలనే ఆలోచన ఎందుకు రావడం లేదు. దీని మూలంగా మానవ వనరులను తీర్చిదిద్దవలసిన హాస్టళ్ళు - సౌకర్యాలు లేక జ్ఞాన వికాసం పొందలేక పోతున్నారు. ఇది ఎదుగుతున్న సమాజనికి నష్టం. ఇది బిసి విద్యార్థులకు నిర్లక్ష్యం చేయడమే అవుతుంది. అంటే కాదు మానవ వనరులను తీర్చి దిద్దా లేకపోతున్నాం అని అన్నారు. స్వంత భవనాలు లేకపోవడం వలన అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. అద్దె భవనాలలో దాలీ-చాలని వసతులతో విద్యార్థులు కిక్కిరిసి యున్నారు. దీని వలన విద్యార్థులు ఆరోగ్యం దెబ్బతింటుంది. చదువు దెబ్బతింటుంది.

పైగా ఏటా అద్దె కింద కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. కావున అన్ని వసతులతో స్వంత భవనాలు నిర్మాణం చేయవలసియుందన్నారు. ఇటీవల బీసీ సంఘం నాయకత్వాన 10 మంది నాయకులు ప్రధానమంత్రిని కలిసి బీసీ హాస్టళ్ల నిర్మాణానికి బడ్జెట్ ఇవ్వాలని కోరాము. ప్రధానమంత్రి కి రాష్ట్ర మంత్రి భూమి కేటాయించి ప్రతి పాధనాలు పంపితే బాలికలకు 80 శాతంకు, బాలురలకు 60 శాతం గ్రాంటు ఇస్తామని ప్రకటించారు. ప్రభుత్వ భూములు అమ్మితే గట్టిగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# విజయ్ కాదు ప్రభాస్



సినీ పరిశ్రమలో ఎక్కువగా ప్రయోగాలకు సిద్ధమయ్యే నిర్మాతల్లో ఒకరు దిల్‌రాజు. భారీ చిత్రాలను నిర్మించడంలో ఎప్పుడూ ఈయన ముందుంటారు. దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణతో కలిసి జటాయు అనే ఫాంటసీ అడ్వెంచర్ ప్రాజెక్ట్ ప్లాన్ చేశారు. దీనిని విజయ్ దేవరకొండతో పాన్ ఇండియా లెవెల్‌లో రూపొందించాలని, భారీ బడ్జెట్‌తో తెరకెక్కించాలని నిర్ణయించారు. స్టోరీ పరంగానే కాకుండా ఈ సినిమా గ్రాండ్ విజువల్స్, కొత్త కాన్సెప్ట్‌తో యూనిక్ సినిమాగా ఉండబోతుందనే టాక్ వినిపించింది. కానీ కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ ముందుకెళ్లలేదు. స్క్రిప్ట్ లెవెల్ నుంచే జటాయు పట్ల దిల్ రాజుకు పూర్తిగా సంతృప్తికి రాలేదని సమాచారం. మోహనకృష్ణ ఇంద్రగంటి కథా కథనాలను ఎంతో జాగ్రత్తగా డెవలప్ చేస్తున్నప్పటికీ, ఈ ప్రాజెక్ట్‌ను విజయవంతంగా నిలబెట్టే విధంగా స్క్రీన్‌ప్లే లేదనే అభిప్రాయంతో దిల్ రాజు వెనక్కి తగ్గారని టాక్. స్క్రిప్ట్‌లో మరిన్ని మార్పులు చేయాలనుకుంటున్నా, కాంబినేషన్ ను నమ్మి అంత భారీ బడ్జెట్ పెట్టి రిస్క్ తీసుకోవడం సరైనదేనా అనే అనుమానాలు నిర్మాతలో మొదలయ్యాయి. అదే సమయంలో విజయ్ దేవరకొండ నటించిన లైగర్ భారీ స్థాయిలో ఫ్లాప్ అవ్వడం కూడా దిల్ రాజు నిర్ణయంపై ప్రభావం చూపింది. పాన్ ఇండియా రేంజ్‌లో వచ్చిన ఆ సినిమా పూర్తిగా విఫలమై, డిస్ట్రిబ్యూటర్లకు పెద్ద నష్టాన్ని మిగిల్చింది. దీంతో విజయ్ మీద అంత భారీ బడ్జెట్ పెట్టడం, ముఖ్యంగా ఒక ఫాంటసీ అడ్వెంచర్ తరహా సినిమాకు ఆయనని సెలెక్ట్ చేయడం సరైన నిర్ణయమా అనే డౌట్స్ నిర్మాతలో ఎక్కువయ్యాయి. దీంతో హీరోను మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. కేవలం హీరో మాత్రమే కాదు, డైరెక్టర్ ఎంపిక విషయంలోనూ దిల్ రాజు కొత్త ఆలోచనలో పడ్డారు. మోహనకృష్ణ ఇంద్రగంటి ఇప్పటి వరకు పెద్ద బడ్జెట్ సినిమాలు డీల్ చేయలేదు. ఆయన దర్శకత్వంలో వచ్చిన 'వి' కూడా మిక్స్‌డ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఓటీటీలో విడుదలైనా ఆ ప్రాజెక్ట్ మీద పెద్దగా హైప్ రాలేదు. దీంతో మోహనకృష్ణ దర్శకత్వంలో భారీ సినిమా ప్లాన్ చేయడం సేఫ్ కాదనే సలహాలు కూడా వచ్చాయట. ప్రస్తుతం దిల్ రాజు ఈ జటాయు ప్రాజెక్ట్‌ను పూర్తిగా కొత్త దారిలో తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. కొత్త దర్శకుడు, కొత్త రైటర్స్‌తో కథను మరింత కమర్షియల్‌గా, భారీగా తీర్చిదిద్దే పనిలో ఉన్నారని టాక్. దిల్ రాజు చాలా కాలంగా ప్రభాస్ తో సినిమా చేయాలని చూస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు జటాయు కథతో ప్రభాస్‌ను అప్రోచ్ చేసే యోచనలో ఉన్నాడని టాక్.

# "పింటు కి పప్పీ" "కిస్ కిస్ కిస్సిక్" గా



మచ్ అవైటెడ్ హిందీ ఎంటర్‌టైనర్ 'పింటు కి పప్పీ' మార్చి 21న హిందీ వెర్షన్‌తో పాటు తెలుగు, తమిళం, మలయాళం కన్నడ భాషలలో "కిస్ కిస్ కిస్సిక్" గా విడుదల కానుంది. ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో గ్రాండ్ రిలీజ్ చేయనుంది. ఈ చిత్రం ట్రైలర్ మార్చి 8న విడుదల కానుంది. లవ్, కామెడీ, యాక్షన్‌తో కంప్లీట్ ఎంటర్‌టైనర్ ఇది. ఈ చిత్రం పింటు అనే తుంటరి కుర్రాడి ప్రేమ, జీవితంలోని ఊహించని మలుపులను నావిగేట్ చేస్తూ హిలేరియస్ ఎంటర్ టైనర్‌గా వుండబోతోంది. ఎమోషన్, నవ్వులు, సర్‌ప్రైజ్‌లతో రోలర్‌కోస్టర్‌గా ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. నిర్మాత విధి ఆచార్య తన ఉత్సాహాన్ని తెలియజేస్తూ'' పింటుకి పప్పీ' గురించి మేము చాలా గర్వపడుతున్నాము. ఇది అద్భుతమైన తారాగణం, టీంని ఒక చోట చేర్చింది మేము సృష్టించిన మాయాజా లాన్ని ప్రేక్షకులు ఎక్సపీరియన్స్ చేయడానికి ఎదురుచూస్తున్నాం" అన్నారు. ఈ చిత్రం శుశాంత్, జాన్యా జోషి ,విధిని పరిచయం చేస్తుంది, వీరితో పాటు విజయ్ రాజ్, మురళీ శర్మ, సునీల్ పాల్, అలీ అస్గర్, అజయ్ జాదవ్, పూజా బెనర్జీ, అదితి సన్వాల్, రియా ఎస్. సోని, ఊర్వశి చౌహాన్, ప్యుమోరి మెహతా దాస్, ముక్తేశ్వర్ ఓజా, గణేష్ ఆచార్య వంటి కీలక తారాగణం కూడా ఉంది.

# జాలీగా కొత్తజంట


అక్కినేని నాగ చైతన్య, శోభితల వివాహం గత ఏడాది డిసెంబర్ 4న వైభవంగా జరిగింది. అన్నపూర్ణ స్టూడియోలోని ఏఎన్నార్ విగ్రహం ముందు ఇరు కుటుంబాల సమక్షంలో ఈ వివాహం జరిగింది. చైతూ, శోభితల వివాహానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలో సోషల్ మీడియాలో దాదాపు రెండు వారాల పాటు వైరల్ అయ్యాయి. పెళ్లికి ముందు జరిగిన కార్యక్రమాలు, పెళ్లి తర్వాత జరిగిన కార్యక్రమాలు ఇలా ప్రతి సందర్భంలోనూ వీరిద్దరి ఫోటోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొట్టాయి. తాజాగా మరోసారి వీరిద్దరి ఫోటో సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తూ తెగ వైరల్ అవుతోంది. అక్కినేని ఫ్యాన్స్ ఈ ఫోటోను తెగ షేర్ చేస్తున్నారు. నాగ చైతన్య, శోభిత చివరిసారిగా తండేల్ సినిమా ఈవెంట్ సందర్భంగా కనిపించారు. ఆ సమయంలో తీసిన ఫోటోలు, వీడియోలు సైతం వైరల్ అయ్యాయి. తాజాగా మరోసారి వీరిద్దరు ఒకే ఫ్రేమ్‌లో కనిపించారు. ఇటీవలే తండేల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని సొంతం చేసుకున్న నాగ చైతన్య విజయానందంలో ఉన్నారు. త్వరలోనే చైతూ కొత్త సినిమా షూటింగ్‌కి జాయిన్ కాబోతున్నారు. అంతకు ముందు భార్య శోభితతో కలిసి విదేశాలకు హాలీడే ట్రిప్‌కి వెళ్లినట్లు తెలుస్తుంది. అక్కడ సింపుల్‌గా నాగ చైతన్య, శోభిత ఇలా కూర్చుని తింటున్న ఫోటోలను క్లిక్ అనిపించారు. ఆ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్ అవుతోంది. స్టైలిష్ లుక్‌లో నాగ చైతన్య కనిపించగా, శోభిత సింప్లీ సూపర్ అన్నట్లుగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.



# హిస్టారికల్ హై కలెక్షన్స్ మూవీస్

**సినీ ప్రేమికులకు రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు కంటే కూడా చరిత్ర ఆధారంగా రూపొందిన చిత్రాలంటే విపరీతమైన మక్కువ పెరిగిపోయింది. భారీ మేకింగ్, గ్రాండ్ విజువల్స్, గొప్ప కథనంతో కూడిన ఇతిహాస చిత్రాలు ప్రేక్షకులకు విభిన్నమైన అనుభూతిని కలిగిస్తున్నాయి. గతంలో 'బాజీరావు మస్తాని', 'తన్హాజీ', 'పద్మావత్' లాంటి సినిమాలు హిస్టారికల్ జానర్‌లో ఘనవిజయం సాధించాయి. అయితే ఇప్పుడు ఆ లిస్టులోకి మరో అద్భుత చిత్రం చేరింది.. అదే 'ఛావా'. విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. చరిత్రలో మరిచిపోలేని పాత్రలతో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న ఈ నాలుగు హిస్టారికల్ మూవీ రికార్డుల కలెక్షన్స్ ఈ విధంగా ఉన్నాయి.**









## 'ఛావా' 601 కోట్లు

కలెక్షన్లతో అగ్రస్థానంలో ఇటీవల 'ఛావా' చిత్రం బాలీవుడ్‌లో అంచనాలకు మించి ఘనవిజయం సాధించింది. శంభాజీ మహారాజ్ జీవితగాథ ఆధారంగా రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకుల హృదయాలను కదిలించింది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా తొలివారమే రూ.300 కోట్లకు పైగా వసూలు చేయగా, రెండవ వారంలోనే 555 కోట్ల మార్కును దాటింది. తాజాగా ప్రపంచ వ్యాప్తంగా రూ.601కోట్లను రాబట్టి 'హయ్యెస్ట్ గ్రాసింగ్ హిస్టారికల్ ఫిల్మ్'గా నిలిచింది. ఇందులో విక్కీ కౌశల్ శంభాజీ పాత్రలో జీవించి పోయాడు, రష్మిక మందన్నా, అక్షయ్ ఖన్నా కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ వారం తెలుగులో కూడా రిలీజ్ అవుతోంది. దీంతో లెక్క మరింత పెరిగే అవకాశం ఉంది.

## 'పద్మావత్' 580 కోట్లు

బాలీవుడ్ దర్శక దిగ్గజం సంజయ్ లీలా భన్సాలీ రూపొందించిన 'పద్మావత్' 2018లో విడుదలై అద్భుతమైన వసూళ్లు సాధించింది. దీపికా పదుకొణే, రణవీర్ సింగ్, షాహిద్ కపూర్ నటించిన ఈ సినిమా విజువల్ మాస్టర్ పీస్‌గా నిలిచింది. రాజపుత్ రాణి పద్మావతి కథ ఆధా రంగా తెరకెక్కిన ఈ చిత్రం విడుదలకు ముందు ఎన్నో వివాదాల్లో చిక్కుకుంది. అయితే విడుదలైన తర్వాత అంచ నాలకు మించి ప్రేక్షకుల మద్దతును పొందింది. ప్రపంచ వ్యాప్తంగా రూ. 580 కోట్ల గ్రాస్ వసూలు చేసి హిస్టారికల్ మూవీస్ లిస్టులో రెండవ స్థానాన్ని దక్కించుకుంది.

## 'తన్హాజీ' 373 కోట్లు

2020లో విడుదలైన 'తన్హాజీ' సినిమా మరాఠీ వీరుడైన సుభేదార్ తన్హాజీ మాలుసారే కథ ఆధారంగా తెరకెక్కింది. అజయ్ దేవగన్ టైటిల్ రోల్ పోషించగా, సైఫ్ అలీ ఖాన్ ప్రతినాయక పాత్రలో కనిపించాడు. ఈ సినిమా కేవలం 3 వారాల్లోనే రూ. 250 కోట్లకు పైగా వసూలు చేయగా, ఫుల్ రన్ లో రూ. 373 కోట్లను రాబట్టి అద్భుతమైన హిట్‌గా నిలిచింది. సినిమాలోని యుద్ధ సన్నివేశాలు, గ్రాండ్ విజువల్స్ ప్రేక్షకులను అబ్బురపరిచాయి.

## 'బాజీరావు మస్తాని' 355 కోట్లు

2015లో వచ్చిన 'బాజీరావు మస్తాని' చిత్రాన్ని దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ అత్యద్భుతంగా తెరకెక్కించారు. బాలీవుడ్ హిస్టారికల్ మూవీస్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్‌గా నిలిచిన ఈ సినిమాలో రణవీర్‌సింగ్, దీపికా పదుకొనే, ప్రియాంకా చోప్రా కీలక పాత్రల్లో నటించారు. బాజీరావు-మస్తాని ప్రేమకథ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.355కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. 'ఛావా' సినిమా సృష్టించిన రికార్డులు చూస్తుంటే బాలీవుడ్‌లో ఇకపై మరిన్ని హిస్టారికల్ మూవీస్ వచ్చేలా ఉన్నాయనిపిస్తోంది. ఈ చిత్రాలు ప్రజల్లో చరిత్రపై ఆసక్తిని పెంచడంతో పాటు, భారీ వసూళ్లు రాబట్టే సత్తా కూడా చాటుతున్నాయి. మరి ఈ హిస్టారికల్ హిట్ లిస్టులో నెక్స్ట్ ఏ సినిమా చేరుతుందో చూడాలి.

# "దిల్ రూబా"తో సెలబ్రేట్ చేసుకుందాం

## - హీరో కిరణ్ అబ్బవరం




సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలింసంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా ఈనెల 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ రవి మాట్లాడుతూ - "దిల్ రూబా" ట్రైలర్ కు మీరు ఇచ్చే రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది. ఒక ప్రొడ్యూసర్‌గా, డిస్ట్రిబ్యూటర్‌గా నాకున్న అనుభవంతో చెబుతున్నా "దిల్ రూబా" కిరణ్ అబ్బవరం కెరీర్‌లో ఎప్పటికీ గుర్తుండి పోయే మూవీ అవుతుంది. 2019లో కిరణ్ నాకు ఈ కథ పంపించాడు. కథ బాగా నచ్చింది. అయితే ఇప్పటి ప్రేక్షకులకు సినిమాను గ్రాండియర్‌గా చూపిస్తేనే ఆదరిస్తున్నారు. ఈ క్రమంలోనే సారెగమా వారితో అసోసియేట్ అయ్యాం. "దిల్ రూబా" సినిమా కంటెంట్ మీరు చూస్తున్నారు ఎంత రిచ్‌గా ఉందో. హీరోయిన్స్ ఇద్దరూ మిమ్మల్ని కంటతడి పెట్టిస్తారు. వాళ్ల పర్ ఫార్మెన్స్ అంత బాగుంటుంది. దర్శకుడు విశ్వకరుణ్ కథ నెరేషన్ తో ఆకట్టుకుంటాడు. మాకు ఒక మంచి మూవీ చేశాడు. డీవోపీ డేనియల్, ప్రొడక్షన్ డిజైనర్ సుధీర్..మ్యూజిక్ చేసిన సామ్ సీఎస్ గారు.ఇలా టీమ్ అంతా చాలా కష్టపడ్డారు. నా ఫ్రెండ్స్ కొందరు ఈ ప్రాజెక్ట్ కోసం సపోర్ట్ చేశారు. వారందరికీ థ్యాంక్స్ చెబుతున్నా. ఈ నెల 14న హోలీ రోజున మా "దిల్ రూబా" సినిమా థియేటర్స్‌లో చూడండి. మీకు తప్పకుండా నచ్చుతుందని చెప్పగలను. అన్నారు.

# 'బందీ'ను ఆదరించిన ప్రేక్షకులకి థాంక్స్

విలక్షణ నటుడు ఆదిత్య ఓం బందీ అనే చిత్రంతో గత వారం ఆడియెన్స్‌ను పలకరించిన సంగతి తెలిసిందే.రఘు తిరుమల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని గల్లీ సినిమా బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి థియేటర్లో ఆడియెన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. బందీ మంచి విజయాన్ని సాధించడంతో చిత్రయూనిట్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జనరల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో..తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జనరల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. 'బందీ సినిమా అద్భుతంగా ఉంది. పర్యావరణాన్ని రక్షించాలనే ఉద్దేశంతో తీసిన ఈ చిత్రం అందరినీ ఆకట్టుకుంది. అందుకే ఈ సినిమాకు ఇంకా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. ఆదిత్య ఓం ఎంతో విలక్షణ నటుడు. యూపీ నుంచి ఇక్కడకు వచ్చి తన ప్యాషన్‌తో పని చేస్తున్నారు. బందీ విజువల్స్, కెమెరా వర్క్ అద్భుతంగా ఉంది. రఘు తిరుమల మంచి పాయింట్‌తో సినిమాను చేశారు. అందరినీ ఆకట్టుకున్న ఈ చిత్రం మరింత ముందుకు వెళ్లాలి. కమర్షియల్‌గా బందీ సినిమా ఆడటం ఆనందంగా ఉంది' అని అన్నారు.



# ఎన్టీఆర్ కోసం విజయ్‌కు నో



టాలీవుడ్‌లో రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కొత్త ప్రాజెక్ట్‌ల లైనప్ నెవ్వర్ బిఫోర్ అనేలా ఉంది. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శక త్వంలో 'కింగ్‌డమ్' సినిమాతో బిజీగా ఉండగా, మరో వైపు 'రౌడీ జనార్ధన్' అనే ఇంట్రెస్టింగ్ మూవీకి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రవికిరణ్ కొలా దర్శకత్వం వహించనున్న ఈ సినిమాను దిల్ రాజు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు.

అయితే ఈ సినిమాలో హీరోయిన్ ఎవరన్నదే ఇప్పుడు ఆసక్తిక రంగా మారింది. ఈ ప్రాజెక్ట్‌కి హీరోయిన్‌గా రుక్మిణి వాసంత్‌ని ఎంపిక చేసేందుకు ప్రయత్నాలు జరిగినట్లు టాలీవుడ్ వర్గాల సమాచారం. 'సప్త సాగరాలు దాటి' సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ కన్నడ బ్యూటీ, విజయ్ సరసన రొమాంటిక్ ఇంట్రెస్ట్‌గా కనిపించనుందని వార్తలు వచ్చాయి. కానీ ఆమె డేట్స్ అందుబాటులో లేకపోవడంతో 'రౌడీ జనార్ధన్' ఆఫర్ ను రిజెక్ట్ చేసిందట. దీంతో ఈ సినిమా కోసం కొత్త హీరోయిన్‌ని వెతికే పనిలో ఉన్నారు మేకర్స్. రుక్మిణి ఇప్పటికే యంగ్ టైగర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందనున్న భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సినిమా షూటింగ్ కోసం ఎక్కువ సమయం కేటాయించాల్సిన అవసరం ఉండటంతో విజయ్ మూవీకి డేట్స్ కేటాయించలేకపోయిందట. టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకోవాలని భావిస్తున్న ఈ భామ, ఎన్టీఆర్ ప్రాజెక్ట్‌పై పూర్తిగా ఫోకస్ పెట్టినట్లు సమాచారం. రుక్మిణి వాసంత్ కెరీర్‌ను చూస్తే, ఆమె యూత్‌లో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. అందం, అభినయం కలబోసిన ఈ నటి, విజయ్ దేవరకొండతో కలిసి నటిస్తే కొత్త జోడీ చూడొచ్చనే క్యూరియాసిటీ పెరిగింది. కానీ ఇప్పుడు ఆమె బిజీ షెడ్యూల్ కారణంగా 'రౌడీ జనార్ధన్'ను చేయలేకపోతోంది. ఇప్పుడు మేకర్స్ ఆమె స్థానంలో మరో యంగ్ హీరోయిన్‌ని తీసుకునే యోచనలో ఉన్నారని టాక్.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.